19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం | 30 అక్టోబరు 2025 | పేజీలు 8



# 'మొంథా' ఉగ్రరూపం



- క్షణక్షణం.. భయంభయం
- జల దిగ్బంధంలో ఉమ్మడి ప్రకాశం
- ఉమ్మడి జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరి
- రోడ్లపై విరిగిపడిన చెట్లు
- పొంగి పొర్లిన వాగులు, చెరువులు, చెక్ డ్యాములు
- గుండ్లకమ్మ, రామతీర్థం రిజర్వాయర్లలో జల తాండవం
- చెరువులను తలపించిన పంట పొలాలు
- పత్తి, మిరప, పొగాకు, జామాయిల్, సుబాబుల్, మొక్కజొన్నలతో పాటు పలు పంటలు మునక
- పంట నష్టపోయి దిక్కుతోచని స్థితిలో రైతన్నలు
- ఆదుకోవాలని కన్నీటి వేడుకోలు
- ఒంగోలును ముంచెత్తిన వాన, నీటిలోనే శివారుకాలనీలు
- ముంపుకాలనీల్లో పర్యటించిన మంత్రులు స్వామి, గొట్టిపాటి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌లు
- విస్తృతంగా నియోజకవర్గాల్లో పర్యటించిన ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, అధికారులు



'మొంథా' ముంచింది. తుపాను ధాటికి ఉమ్మడి ప్రకాశం జిల్లా వణికిపోయింది. రెండ్రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో జల తాండవం ఏర్పడింది. బలమైన ఈదురుగాలులతో భారీ వృక్షాలు, చెట్లు నేలకొరిగాయి. దీంతో ప్రజలు అతలాకుతలం అయ్యారు. రహదారుల వెంట చెట్లు రోడ్లపై విరిగిపడ్డాయి. పంట పొలాలు చెరువులను తలపించాయి. పత్తి, మిరప, జామాయిల్, సుబాబుల్, పొగాకు, మొక్కజొన్న పంటలతో పాటు పలు రకాలు పంటలు వర్ష బీభత్సానికి నీట మునిగాయి. కొన్ని కోట్ల మేర అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన సభ్యులు, ఇన్‌చార్జ్‌లు వారి నియోజకవర్గాల్లో ముంపునకు గురైన గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



















# బీభత్సం సృష్టించిన మొంథా తుపాను




నగరం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను కారణంగా గత రెండు రోజులుగా అత్యంత భారీ వర్షాలు కురిశాయి. మంగళవారం రాత్రి తుఫాను తీరం దాటడంతో ఈ ప్రాంతంలో ఈదురుగాలులలతో కూడిన వర్షం భీభత్సం సృష్టించింది. బుధవారం తెల్లవారు ఝాము వరకు గాలితో పాటు వర్షం పడుతూనే ఉంది. అక్కడక్కడ విద్యుత్ వైర్లు తెగిపడటంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు బుధవారం ఉదయం 10 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించగలిగారు. ఈదుపల్లి, పూడివాడ, పెదపల్లి, చినమట్లపూడి గ్రామాల్లోని ముదురు వరి పొలాలు కొంత మేర వంగటంతో పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఆలస్యంగా వరి నాట్లు పూర్తిచేసిన చేలల్లో వర్షపు నీరు నిలిచినప్పటికీ భారీ నష్టం నుంచి రైతన్నలు తప్పుకున్నారు. నగరం-బాపట్ల ఆర్ & బి రహదారిలో కమ్మవారిపాలెం వద్ద తాటిచెట్టు, చిరకాలవారిపాలెం వద్ద చెట్టు విరిగి పడటంతో అధికారులు హుటాహుటిన తొలగించి, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చేశారు. తుఫాను తీవ్రతను అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించటంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు ప్రాణ, ఆస్థి నష్టం సంభవించలేదని చెప్పవచ్చు.



## మంత్రి ఆదేశాలతో నిత్యావసర సరుకులు పంపిణీ

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో అనగాని శివప్రసాద్ సూచనలతో తుపాన్ ప్రభావం వలన సర్వం కోల్పోయిన చెరుకుపల్లి పంచాయతీలోని కాలవ కట్టపై ఉన్న 50 ఎస్టి కుటుంబాలకు బుధవారం చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ కందుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కె మూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు డివి రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దివి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, మండల రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగుల పున్నారావు, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు సొంటి సుబ్బయ్య, అందే సాంబశివరావు, రంగయ్య, కోటేశ్వరరావు, కుంచా సాయి తదితరులు పాల్గొన్నారు.

## మా పరిస్థితిని అధికారులు తిలకించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మం డల కేంద్రమైన భట్టిప్రోలు ప్రభుత్వ వైద్యశాల వెనుక 38 సంవత్సరాల నుండి స్థిర నివాసం ఏర్పరచుకొని జీవిస్తున్న నాకు ఎటువంటి వసతులు అధికారులు కల్పించకపోవడం విచారకరమని నీలాపు సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో భట్టిప్రోలు పంచాయతీ అధికారులకు అనేకమార్లు వినతిపత్రం ఇచ్చి తెలియపరచుకున్నప్పటికీ మా ఇంటి పరిసర ప్రాంతాలలో డ్రైనేజీని ఏర్పాటు చేయక రోడ్లు విస్తరించగా మెరకలు వేయక పోవడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నా నాన్నరు.కొద్దిపాటి వర్షానికి మోకాటి లోతు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సుబ్బారావు వివరించారు.ఇప్పటికైనా అధికారులు తన పరిస్థితిని గమనించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని సుబ్బారావు కోరుతున్నారు.



## మృతులకు చింతలపూడి నివాళి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం, 20వ వార్డు ఎన్టీఆర్ నగర్ నందు మొంథా తుఫాను కారణంగా మరణించిన రేకునార్ లక్ష్మి మరియు వనపర్తి హనుమంత రావు భౌతికకాయాలను నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో అద్దంకి పట్టణ వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు కాకాని రాధా కృష్ణ మూర్తి,20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు మరియు పట్టణ వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పొంగిన వాగులు - ఆగిన వాహన రాకపోకలు

కొండేపి, మేజర్‌న్యూస్: మొంథా తుపాను కారణంగా మండలో రెండు రోజుల నుండి వర్షాలకు వాగులు వంకలు పోంగిపోర్లుతుండటంతో రాకపోకలు ఇబ్బందిగా మారింది. కొండేపి మండలంలో పెరిదేపి దగ్గర వాగు పొంగడంతో టంగుటూరు వైపునుండి వచ్చే వాహనాలు బుధవారం పూర్తిగా రాకపోకలు ఆగిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారు. కొండేపికి సమీపంలో అట్లేరు పోంగిపోర్లడంతో అనకర్లపూడి వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్ళేటువంటి వాహనాలను పోలీసులు ఆపివేసి ప్రమాదాలు జరగకుండా ముందుస్తు చర్యలు తీసుకున్నారు కామేపల్లి పెట్లురు వైపు పోయే వాహనాలను రెవిన్యూ పోలీసులు అధికారుల సమన్వయంతో ఆపివేసి ఏలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ వర్షం రెండురోజులు ఇదేవిధంగా కొనసాగితే మండలంలో రైతులు, రైతు కూలీలకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని మండల ప్రజలు అంటున్నారు.

## తప్పిన మొంథా ముప్పు.. ఊపిరి పీల్చుకున్న అధికారులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ తీరం దాటటంతో గండం నుంచి మండల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గత నాలుగు రోజులుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ముందు జాగ్రత్తలు తీసుకుంటూ అధికారులను వెన్నంటి ఆదేశాలు ఇవ్వడంతో తహసీల్దార్ ఎమ్ శ్రీనివాసరావు అన్ని రకాలుగా అప్రమత్తంగా ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా మండలంలోని 11 రిహాబిలిటేషన్ సెంటర్లలో గత రెండు రోజులుగా 411 మందికి ప్రభుత్వ ఆదేశాల మేరకు రక్షణ చర్యలు చేపట్టారు. అవసరమైన తక్షణ సేవలు అందించి ఎటు వంటి ఆపదలు లేకుండా యంత్రాంగంతో సేవలను అందించారు.బుధవారం ఉదయం అల్పాహారం తీసుకున్న బాధితులు తుఫాన్ గండం తప్పడంతో తిరిగి వారి గృహాలకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివా సరావు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని, లంక గ్రామాలైన ఓలేరు,పెదలంక, పెదపులివర్రు, వెల్లటూరు,ఐలవరం గ్రామాల్లో 431 మంది రైతులకు సంబంధించిన 246 హెక్టార్లలో అరటి పంటకు ప్రీమిలినరీ గా దెబ్బతిందని అన్నారు. అయితే ఐలవరం లోని రిహాబిలిటషన్ సెంటర్లో 4 గురు మాత్రమే ఇంకా శిబిరంలో ఉన్నట్లు చెప్పారు.సెంటర్ కి వచ్చిన ఒక్కో కుటుంబానికి రూ 3 వేలు నగదు,25 కేజీల బియ్యం,ఒక్కొక్కరికి రూ 1000 నగదు,ఒక కిలో కందిపప్పు,కిలో పామాయిల్,ఉల్లి కిలో ఇస్తామని, ఫిషర్ మేన్స్,చెనేతల కు అయితే 50కే బియ్యం ఇస్తామన్నారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వేణుగోపాల్,డిప్యూటీ తహసిల్దారు అనగాని శాంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో వాగులను పరిశీలించిన టిడిపి నాయకులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉండాలని ఆదేశాలతో స్థానిక మండలంలోనిఎస్సీ కాలని ఆనుకొని ప్రహించే ఎర్రవాగు ఇళ్ళలోకి వచ్చే ప్రమాదం ఉండటం వలన పూడిక తీత కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి మండల క్లస్టర్ కన్వీనర్ గాయం తిరుపతిరెడ్డి, యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారెడ్డి ఆర్‌టిఆర్ ముక్కు శ్రీనివాసరెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటి సుబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిరెడ్డి వీరనారాయణ రెడ్డి, గంటా రవీంద్రా రెడ్డి, గంటా వెంకట్రామి రెడ్డి, ఉప సర్పంచ్ కత్తి కిషోర్ ,మత్తయ్య, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన పంట పొలాలు





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సాగు చేస్తున్న పైరులు పైరులు తుఫాను ప్రభావంతో అధిక శాతం నేలకొరి గాయి.గత నాలుగు నెలలుగా రేయనక పగల నక సాగు చేస్తున్న పేర్లకు ఆర్థిక ఇబ్బందులు ఎన్నో ఉన్నా సకాలంలో వాటిని పెంచి పోషించి న రైతులకు తుఫాను రైతులను నిరాశపరి చింది.గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, తోడుగా మంగళవారం సాయంత్రం నుంచి తీస్తున్న ఈదురుగాలులకు అరటి,కంద, పసుపు,తమలపాకు, కూర తోటలు,కాకర, దొండ పందిర్లు,వరి పైర్లు నేలమట్టమయ్యాయి. వేల రూపాయల ఖర్చు చేసి ఇంకా రెండు నెలలలో చేతికి అంది వస్తుందన్న పంట నీటి పాలు అవటంతో రైతులు అప్పుల పాలు అవడం ఖాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని ఆదరించాలని వారు కోరుతున్నారు. మాగాణి భూముల్లోనీ వరి పైరు,లంక పరిసర ప్రాంతాలలో సాగుచేసిన వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి.ఇటీవల కృష్ణానది వరదల కారణంగా వాణిజ్య పంటలు సాగు చేసిన రైతులకు దెబ్బ మీద దెబ్బగా ఈ తుఫాను ప్రభావం ఇంకా దెబ్బతీసింది. ప్రభుత్వపరంగా ఎన్యుమరేషన్ చేయించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## హాజీపురం చెరువుకు టిడిపి నేతలు మరమ్మతులు



మండల పరిధిలోని హాజీపురం చెరువు మరమ్మత్తులు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు నీటి సంఘం అధ్యక్షులు కోటపాటి రమేష్ రెడ్డి, వైస్ చైర్మన్ గాయం సుబ్బారెడ్డి మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి వైస్ చైర్మన్ గాయం సుబ్బారెడ్డి మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి దొడ్డి చింతల సర్పంచ్ స్థానికమ్మ బ్రహ్మారెడ్డి గుమ్మా నాగూరు మరియు తదితర నాయకులు కలిసి హాజీపురం సప్లై ఛానల్ దగ్గర నీరు వృధాగా పోతున్న కారణంగా ఇసుక బస్తాలు వేసి కూలీల ద్వారా నీళ్లు తూము ద్వారా బయటికి వెళ్లకుండా రిపేరు చేయించడం జరిగినది.

## తుపానుకు కూలిన చెట్లను తొలగించిన మంత్రి సోదరులు

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజల భద్రత లక్ష్యంగా అనగాని సత్యప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలకు తుఫాన్ తలవ ంచింది. తుఫాను బీభత్సంలో మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ ప్రజలతో పాటు నిలిచి ఏ ఎస్ పి ట్రస్ట్ ఆధ్వర్యంలో విశేష సేవలు అందించారు. తుఫాను బీభత్సం తీర ప్రాంత ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. తుఫాను ప్రమాదాన్ని లెక్కచే యకుండా సేవా ధ్యేయంతో ముందుకు సాగి మానవతా విలువలకు ఏ.ఎస్.పి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నూతన నిర్వచనం ఇచ్చారు. తుఫాను కారణంగా అనేక ప్రాంతాల్లో భారీ చెట్లు కూలిపోవడంతో రవాణా సదుపాయాలు స్తంభించాయి. నిస్వార్థ ప్టా సేవలతో రవాణా సౌకర్యాలు పునరుద్ధరించి ప్రజలకు ఊరట కల్పించారు. మరోపక్క లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురవడంతో ఇళ్లలో చిక్కుకుపోయిన ప్రజలను బృందాలుగా ఏర్పడి ట్రస్ట్ సభ్యులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ప్రభుత్వ అధికారులతో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అవసరమైన ఆహారం, త్రాగునీరు, దుస్తులు, మందులు అందించారు. ట్రస్ట్ సేవకులు ప్రజలతో మమేకమై వారికి ధైర్యం చెప్పారు. భయంకరమైన తుఫానులో ప్రజలకు సేవలందిస్తూ.. మేమున్నామని భరోసా కల్పించిన శివప్రసాద్ సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని తుఫాను బాధితులు అభినందించారు. ఏ.ఎస్.పి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సురక్షితమే మా మొదటి కర్తవ్యం మా అవసరం ఎక్కడ ఉన్నా సేవలందించేందుకు మేము సిద్ధంగా ఉంటామన్నారు.

# వర్షపునీరు బయటకు పంపేందుకు చర్యలు

**మొంథా తుపాన్ కారణంగా పోతురాజుకాలువ పరివాహక కాలనీల్లోకి చేరిన వర్షపు నీరు**

**ఎమ్మెల్యే జనార్ధన్ ఆదేశాల మేరకు ముందస్తుగా పూడిక తీయించడంతో తప్పిన పెనుప్రమాదం**

**పలు కాలనీల్లో చేరిన వర్షపు నీటిని బయటకు పంపేందుకు చర్యలు చేపట్టిన కార్పొరేషన్ యంత్రాంగం**

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: అంచనాలకు మించి మొంథా తుపాన్ విరుచుకుపడపటంతో ఒంగోలు నగరం జలమయం అయ్యింది. పోతురాజుకాలువ పొంగి పలు కాలనీలలోకి నీరు చేరింది. స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు రెండు మాసాల కిందట కార్పొరేషన్ అధికారులు పోతురాజు కాలువలో పూడిక తీత పనులు చేపట్టారు. రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా చేపట్టిన ఈపనులు ఇప్పుడు ఒంగోలు నగరాన్ని ఎంతగానో ఆదుకున్నాయి. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు చేపట్టిన ముందుచూపు చర్యల వల్ల ఒంగోలు నగరానికి పెను ప్రమాదం తప్పింది. పోతురాజు కాలువను ఆనుకొని అనేక కాలనీలు ఉన్నా కేవలం కొన్ని కాలనీలలోకి మాత్రమే నీరు ప్రవహించింది. తుఫాన్ వల్ల నగరంలో భారీగా వర్షపాతం నమోదయ్యింది. ప్రధాన డ్రెయినేజీలలో పరిమితికి మించి వర్షపునీరు ప్రవహించింది. పోతురాజు కాలువ పరివాహక ప్రాంతంలోని కొన్ని కాలనీలతో పాటు నగరంలోని పలు కాలనీలలోకి, ఖాళీ




స్థలాలలోకి వర్షపు నీరు వచ్చింది. పలు కాలనీలలో ఎటు చూసినా కనుచూపు మేరలో నీరు కనిపించింది. పోతురాజు కాలువను ఆనుకొని ఉన్న కురుణాకాలనీ, బిలాల్‌నగర్,కేశవరాజు కుంట, భరత్ కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, జయప్రకాష్ కాలనీ, జయప్రకాష్‌కాలనీ ఎక్సటెన్షన్, సత్య నారాయణపురం, ఎన్‌జిఓ కాలనీలలోకి భారీగా వర్షం నీరు వచ్చి చేరింది. మధర్ థెరిస్సా కాలనీ, న్యూ అంబేద్కర్ కాలనీ, చెరువుకొమ్ముకాలెం, జగజ్జీవన్‌రావుకాలనీ, వెంగముక్కపాలెం, భాగ్యనగర్ హౌసింగ్‌బోర్డు కాలనీలు కొంత మేర నీట మునిగాయి. అంబేద్కర్ భవన్, దాని చుట్టు పక్కల ఉన్న కాలనీలు, ఖాళీ స్థలాలలో నీరు చేరడంతో ఆనీటిని బైపాస్ రోడ్డు వెంట ఉన్న ప్రధాన కాలువలోకి మళ్లించారు. బైపాస్ వెంట ఉన్న ప్రధాన కాలువ ద్వారా నీరు బయటకు వెళ్లేందుకు అవాంతరాలు ఏర్పడంతో మూడు జెసిబిల సాయంతో నీటిని బయటకు పంపారు. వివిధ కాలనీలలో చేరిన వర్షపు నీటిని బయటకు పంపేందుకు అధికారులు యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. భారీ సంఖ్యలో జెసిబిలను రంగంలోకి దించి నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేశారు. బుధవారం రాత్రి వరకు ఈ కార్యక్రమాలు కొనసాగాయి. గురువారానికి నగరంలోని అన్నీ కాలనీలు పూర్వ పరిస్థితులకు రావచ్చని అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు, ఇంజినీరు ఏసయ్యలు పర్యటించారు. కాలనీలలో చేరిన వర్షపు నీటిని బయటకు పంపేందుకు చేపట్టిన కార్యక్రమాలను వారు పర్యవేక్షించారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సంత నూతలపాడులోని హైస్కూలు, సేవా సంకల్పు చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో దాత మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు స్వచ్ఛందంగా అందించిన మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం సంత నూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఇందులో భాగంగా బాధితులకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ స్వయంగా వడ్డించారు. మొదట సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో గల



పెద్ద చెరువు అలుగు పారి ఒంగోలు–కర్నూల్ రహదారికి అత్యధికంగా నీరు వచ్చి ట్రాఫిక్ నిలిచిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పరిశీలించారు. దీనిపై ఎంపీడీవో డి.సురేష్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, తాహసిల్దార్ ఎస్.ఎల్. నారాయణరెడ్డిలు ఎమ్మెల్యే విజయ కుమార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఇ వెంకటేశ్వర రెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్.జె.ఇ మధుసూధనరావు, పంచాయతీ కార్యదర్శి ఎన్. ప్రతాప్‌కుమార్, వీఆర్వోలు వెంకట స్వామి, శ్రీనివాసులు, మండల టిడిపి ప్రెసిడెంట్ మద్దినేని హరిబాబు, మండల టిడిపి ప్రధానకార్యదర్శి రావులపల్లి సురేష్‌బాబు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాస రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.వి.శ్రీలత, టిడిపి గ్రామఅధ్యక్షులు బొద్దు శంకర్‌బాబు, టిడిపి నాయకులు చిట్టంశెట్టి శ్రీనివాసరావు, పి.నారాయణస్వామి చౌదరి, నల్లూరి ఝాన్సీ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కృష్ణవేణి

**చలికి ఇబ్బంది పడుతున్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ**

పొదిలి, మేజర్‌న్యూస్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు కొ్ట్రా కృష్ణవేణి మానవత్వం చాటుకున్నారు. మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చలికి ఇబ్బంది పడుతున్న మల్లవరం గ్రామంలోని వృద్దులకు బుధవారం మానవత సభ్యురాలు కొ్ట్రా కృష్ణవేణి ఇచ్చిన దుప్పట్లను మానవత డైరెక్టర్ యర్రం వెంకటేశ్వర రెడ్డి, అశోక్ బండి, మల్లవరం పంచాయతీ కార్యదర్శి పద్మలు పంపిణీ చేశారు. మానవత్వం చాటుకొని వృద్ధులకు దుప్పట్లు అందజేసిన మానవత సభ్యురాలు కృష్ణవేణిని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.



## దేవకీమర్రిలో నివాస ప్రాంతాలకు వర్షపు నీరు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయతీ అటవీప్రాంతంలో గల దేవకీమర్రి గ్రామంలో పురాతన గుడిసెలు మట్టిమిద్దెలలో ఉంటున్న పలుకుటుంబాల నివాస ప్రాంతాలకు వర్షపునీరు రావడంతో వీఆర్వో మాల కొండయ్య టిడిపి క్లస్టర్ ఇంచార్జి కె.వెంకట కొండయ్య దృష్టికి తీసుకురాగా విషయాన్ని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి తెలపడంతో నివాస ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలపడంతో గ్రామానికి వెళ్లి భరోసా కల్పించి ఇబ్బందులు లేకుండా తమవంతు తగిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా వర్షాల సమయంలో ఇళ్లలో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ స్థులు తమకు స్థలం కేటాయించి పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని అన్నారు.



**డొక్కలవాగు ఉధృత ప్రవాహం..**

మండలంలోని ఉప్పలపాడు సమీపంలో పీరుమోటు వద్ద సోమ, మంగళవారాల్లో కురిసిన వర్షానికి డొక్కలవాగు పొర్లడంతో కల్వర్టు మీద నీరు అధికంగా ప్రవహిస్తున్నందున వాహనదారులు ప్రజలు ప్రవాహం తగ్గేవరకు ప్రయాణించవద్దని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం పీరుమోటువద్ద డొక్కలవాగు ప్రవాహాన్ని ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు.



## పల్లె కంటేరు వాగును పరిశీలించిన ఏఎంసీ చైర్మన్

పొదిలి, మేజర్‌న్యూస్: మొందా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం పొదిలి మార్కాపురం అడ్డరోడ్లోని పల్లె కంటేరు వాగును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్ పరిశీలించారు.ఈ సందర్భంగా పల్లెకంటేరు వాగులో ప్రవహిస్తున్న నీటి ఉధృతిపై విఆర్ఓ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవసరం ఉంటే తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటికి రావద్దని సూచించారు. ప్రజలు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఆయన వెంట ఏజీ ఈపీ న్యాయవాది షబ్బీర్, వీఆర్వో రమేష్ తదితరులు ఉన్నారు.

## పేపర్ బాయ్స్‌కి రైన్ సూట్ కమ్ స్వెట్టర్స్ పంపిణీ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: పేపర్ బాయ్స్ శీతాకాలం చలితో, వర్షాకాలం వానలతో ఎన్ని అవస్థలు పడుతుం టారు. కాలేజీల్లో, హైస్కూల్స్‌లో చదువుకుంటూ పార్ట్‌టైం జాబ్‌గా పేపర్ బాయ్స్‌గా చేస్తున్న యువకులు తమ ఇబ్బందిని లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి, బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో చీమకుర్తిలోని పేపర్ బాయ్స్ అందరికీ రైన్ సూట్ కమ్ స్వెటర్లను లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చలువాది బదరీ నారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షులు చలువాది పార్థసారథి డైరెక్టర్ చలువాది రమేష్ తదితరులు పాల్గొన్నారు. అడిగిన వెంటనే వాటిని సమకూర్చినందుకు లయన్స్ క్లబ్ వారికి పేపర్ బాయ్స్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్.ఎల్.పురం శిబిరం వద్ద 200 మందికి భోజన వసతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆర్ ఎల్ పురం పంచాయతీ పరిధిలో బుధవారం రామతీర్థం గుడి దగ్గర క్యాంపు దగ్గర గుడిసెలు యందు వర్షం పడినందువలన వారికి 200 మందికి భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.నరేంద్ర గ్రామ పెద్దలు పమిడి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అశోక్‌కుమార్



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త బైరెడ్డి పిచ్చిరెడ్డి కుమార్తె వివాహం బుధవారం జరుగుగా అద్దంకి వైసిపి సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి బండి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com





పరిశీలిస్తున్న ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు













పరిశీలిస్తున్న బాపట్ల కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్













# 'మొంథా' ఉగ్రరూపం











**సూర్యప్రతినిధి, ఒంగోలు**

'మొంథా' తుఫాన్ తీరం దాటడంతో జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమైయ్యారు. ఉమ్మడి జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి నేతృత్వంలో జిల్లా కలెక్టర్లు ఆదేశాలతో తుపాను ముంపు గ్రామాల్లో సహాయక చర్యలు ఊపందుకున్నాయి. భారీ వర్షాలకు రహదారులన్నీ చెరువులను తలపించాయి. రోడ్లపై విరిగిపడిన చెట్లను జేసిబీల సహాయంలో తొలగించారు. చెరువులు, చెక్ డ్యాములు పొంగి పొర్లి గ్రామాల్లోకి వరద నీరు వచ్చింది. దీంతో ఆయా గ్రామాలు నీటి మునిగాయి. ముందే గ్రహించిన అధికారులు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు విస్తృత పర్యటన

ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శాసన సభ్యులు, ఇన్‌చార్జ్‌లు వారి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌తో పాటు ఎస్ఎన్‌పాడు శాసన సభ్యులు బీఎన్ విజయ



కుమార్, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల శాసన సభ్యులు ఎంఎం కొండయ్య, దర్శి, వైపాలెం ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మ, గూడూరి ఎరిక్షన్ బాబులు ఆయా ప్రాంతాల్లో మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ముంపు గురైన గ్రామాలను సందర్శించారు. అక్కడ సహాయక చర్యలు ముమ్మరం చేశారు. బాధిత కాలనీవాసులతో మాట్లాడారు. వారికి కావాల్సిన తక్షణ వస్తు, ఆర్థిక సహాయ సహకారాలు అందించే పనిలో నిమగ్నమయ్యారు.

## నీట మునిగిన పంటలు

తుపాను దాటికి పంటలన్నీ నీట మునిగాయి. పత్తి, మిరప, మొక్కజొన్న, పొగాకు, జామాయిల్‌లతో పాటు పలు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో రైతన్న పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరుగా మారింది. రైతులు ఏమి చేయలేని పరిస్థితి ఎదుర్కొంది. ఉమ్మడి ప్రకాశం జిల్లావ్యాప్తంగా కొన్ని కోట్ల మేర రైతులు నష్టపోయినట్లు అంచనా. పంట నష్ట సహాయం వెంటనే అందించాలని, లేకపోతే తాము కోలుకునే పరిస్థితి లేదని రైతులు ప్రభుత్వాన్ని కన్నీటి విజ్ఞప్తి చేస్తున్నారు.









# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తుఫాను ప్రభావిత ప్రాంతాలను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విస్తృతంగా పర్యటించారు. కనిగిరి మండలంలోని నేలటూరి గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండడంతో అలుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా, అలుగు ఉధృతి తగ్గేవరకు వాహనాల రాకపోకలను నిలిపివేయాలని పోలీసులు మరియు అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా పునుగోడు చెరువు, తాళ్లూరు, గుడిపాడు గ్రామాల్లో పర్యటించి, ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులను పరిశీలించి, వాహన దారులు వాగులు దాటకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం హనుమంతునిపాడు మండలంలోని దాసరిపల్లిలో ఎర్రవాగు ఉధృతిని పరిశీలించి, స్వయంగా జెసిబి యంత్రాలతో చేపడుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. నందనవనంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంను పరిశీలించారు.వెలిగండ్ల మండలంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న సజ్జ పంటను వ్యవసాయాధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసర సేవలను నిరంతరంగా కొనసాగించాలన్నారు. వైద్య సేవలు, తాగునీటి సరఫరా, శానిటేషన్ వంటి సేవల్లో ఎక్కడా అంతరాయం కలగకూడదన్నారు.తుఫాను కారణంగా జరిగిన నష్టంపై ప్రాథమిక అంచనా నివేదికను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు కష్టాలు వచ్చిన ప్రతిసమయంలో ప్రజలతోనే ఉంటాను. పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. ప్రతి గ్రామంలో పరిస్థితులను దగ్గరగా పరిశీలించి ప్రజల భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే తుఫాను ప్రభావంతో నష్టపోయిన బాధితులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని, ముందస్తు అప్రమత్త చర్యలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా సమర్థవంతంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. తుఫాను సహాయక చర్యల్లో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చాలా సంవత్సరాల తర్వాత వాగులు, చెరువులు నిండిపోవడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎడిఏ షేక్ జైనులాబ్దిన్, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, కె.ఇంద్రభూపాల్ రెడ్డి, నాయకులు ఎమ్.చెంచిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, బాలు ఓబులరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## వర్షం వరమా... విధ్వంసమా?

పామూరు, మేజర్‌న్యూస్: బోర్ల కింద వరి మునగగా రైతుల ఆశలు ఆవిరైపోయాయి. వర్షం రాక పొలాలు ఎండిపోయాయి. ఇప్పుడు వర్షం ఎక్కువై పంటలు మునిగిపోయాయి. ఈ పరస్పర విరుద్ధ దెబ్బతో అన్నదాత జీవితం కష్టాల సముద్రంలో తేలుతుంది.గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల బోర్ల కింద సాగు చేసిన వరి పంటలు నీటిలో ఊపిరాడక చనిపోతున్నాయి.పొలాలు చెరువుల్లా మారి పండాల్సిన ధాన్యం తప్పిపోయింది.రుణాలు తీసుకుని బోర్లు తవ్వించి పంట నాటాం ఇప్పుడు అది మునిగిపోయింది. ఎవరైనా చూసే వారుంటారా? అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టం కళ్ళముందు కనిపిస్తూనే అధికారులు మాత్రం మౌనంగా ఉన్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిని అత్యవసరంగా పరిశీలించి పంట నష్టం అంచనా వేసి తక్షణ సాయాన్ని ప్రకటించాలని బోర్ల కింద సాగు చేసి వరి పంట నష్టపోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పొంగిన నల్లవాగు

### దోర్నాల-శ్రీశైలం శిఖరం వద్ద భారీగా నిలిచిపోయిన వాహనాలు

### పెద్దబొమ్మలాపురం చెరువు అలుగు పారకం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని దోర్నాల మండలం పెద్ద బొమ్మలాపురం గ్రామ చెరువు గతంలోని పూర్తిగా నిండి ఉన్నది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఉదృతంగా అలుగు ద్వారా నీరు ప్రవహిస్తుంది. శ్రీశైలంలో ఘాట్ రోడ్డులో తుమ్మల బైల్ వద్ద వాగు రహదారిలోపై పడుతుండగా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. శ్రీశైలం వెళ్ళే వాహన దారులకు వై.పాలెం సీఐ అజయ్ కుమార్, దోర్నాల ఎస్సై మహేష్ తగు సూచనలు చేశారు. మండలంలోని జమ్మి దోర్నాల గ్రామంలో నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.

## శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 పేద కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావిత ప్రాంతాలలోని పేదలకు శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. .చీమకుర్తి మండలం రామతీర్థంలోని రామతీర్థం క్యాంప్ కాలనీలో శివం పౌండేషన్ వారి ఆధ్వర్యంలో వందమంది పేద కుటుంబాలకు చీమకుర్తి తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వరద నీరు చేరిన పేదల గుడిసెలను పరిశీలించి, వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం గురించి వరద బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎల్.పురం గ్రామ తెలుగు టిడిపి అధ్యక్షులు పమిడి శ్రీనివాసరావు, వై శేఖర్, ఎన్ రామారావు, ఎం శ్రీనివాసరావు,నాగరాజు, హరి, తిరుమల, సలీం సుధీర్, కాసియా, కాలనీకి చెందిన మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.



## ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సిఐ ప్రసాద్

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి సిఐగా డి. ప్రసాద్ బుధవారం పదివి బాధ్యతలు స్వీకరించారు. నూతన సీఐ ప్రసాదుకు చీమకుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండలంలో ఎమ్మెల్యే ముత్తుముల విస్తృత పర్యటన

### నియోజకవర్గంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులు

### కంభం చెరువులో గంగమ్మకు జలహారతి ఇచ్చిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ నేపథ్యంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలో ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులను, చెరువులను పరిశీలించారు. బుధవారం నియోజకవర్గంలోని గిద్దలూరు, కొమరోలు, బెస్తవారిపేట, కంభం, అర్ధవీడు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. కొమరోలు మండలంలోని తాటిచర్ల గ్రామ చెరువుకు వరద ఉదృతి ఎక్కువ కావటంతో జేసీబీ ద్వారా అలుగు నుండి నీటిని తరలించే పనులను పరిశీలించారు. బెస్తవారిపేట మండలంలో ఉదృతంగా ప్రవహిస్తున్నన్న పీతిలేరు, సోమవారిపేట సమీపంలోని చీతీరాల కతువను పరిశీలించారు. అనంతరం నాగులవరం రోడ్డులోని కంభం చెరువు అలుగును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిండుకుండలా మారిన కంభం చెరువుకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు. 100 ఏళ్లలో కంభం చెరువు ఉప్పొంగటం ఇది 12వ సారి అని ఇది చాలా సంతోషకరమైన విషయమన్నారు. కంభం మండలం తర్వాత అర్ధవీడు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే చీమలేటిపల్లె సమీపంలోని చీమలేరు, ఎర్రవాగులు, చిన్నకందుకూరు, పెద్ద కందుకూరు గ్రామాల మధ్యలో ఉదృతంగా ప్రవహిస్తున్న జంపలేరు వాగును పరిశీలించారు, వాగు ఉదృతి తగ్గేంత వరకు ప్రజలు వాగు దాటవద్దని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులు, వాగులు నిండాయని, నేటి మధ్యాహ్నం నుండి తుఫాన్ ప్రభావం తగ్గిందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే లోతట్టు ప్రాంతాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే పాటు, రెవిన్యూ, ఆర్ అండ్ బి పోలీస్ అధికారులు నాయకులు పాల్గొన్నారు.







# మనోవికాస కేంద్రానికి రిలయబుల్ ట్రస్ట్ చేయూత

### నిత్యావసర సరుకులు అందజేసిన ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రవి

ఒంగోలు, మేజర్ న్యూస్: మానసిక దివ్యంగుల్లో ప్రత్యేక ప్రతిభా పాటవాలు ఉంటా యని వారి పునరావాసానికి తమ వంతు చేయూతనంది స్తామని రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తెలిపారు. ఒంగోలు పట్టణంలో నిర్వహిస్తున్న ఉమా పునరావాస కేంద్రంలోని చిన్నారులకు రూ. ఒక లక్ష విలువైన నిత్యావసర సరుకులను చిన్నారులకు అవసరమైన వస్తువులను ఆయన చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. రవి మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని, అవసరం ఉన్నవారికి సహాయం అందించాలని రిలయబుల్ ట్రస్టును ప్రారంభించామని తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, మానసిక దివ్యాంగుల, కుష్టు బాధితుల వేదన తీర్చేందుకు, మహిళల స్వయం ఉపాధికి రిలయబుల్ ట్రస్టు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఒంగోలు పట్టణంలో పునరావాస కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఎస్పీ రెడ్డిని ఆయన అభినందించారు.





- దర్శిలో గొట్టిపాటి లక్ష్మి సుడిగాలి పర్యటన
- అన్నదాతలకు అండగా ప్రభుత్వం
- అయ్యప్ప స్వాములను సురక్షిత ప్రాంతాలుకు తరలింపు
- బాధితులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ
- తుఫాన్ సహాయక చర్యల్లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పరుగులు
- డాక్టర్ లక్ష్మీ పనితీరుకు అభినందనలతో ముంచేత్తిన ప్రజలు

# బాధితులకు బాసటగా

దర్శి, మేజర్న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో గత నాలుగు రోజుల నుండి నియోజకవర్గంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి పంట పొలాలు నీటమయ్యాయి కలవర్టులు, రోడ్లు దెబ్బతిన్నాయి. తుఫాన్ సహాయక చర్యల్లో భాగంగా బుధవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి నియోజకవర్గం లో దర్శి పట్టణంతో పాటు మండలాలలోని వివిధ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి బాధితులకు బాసటగా నిలిచారు. ఎక్కడ సమస్య ఉన్న అక్కడికి వెళ్లి నేనున్నానంటూ ఆ సమస్య పరిష్కారం అయ్యేవరకు అక్కడే ఉండి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి పరిష్కరించగలిగారు. బాధిత ప్రజలు డాక్టర్ లక్ష్మి పనితీరుకు అభినందనలతో ముంచేత్తారు. మంగళ వారం అర్ధరాత్రి ప్రతి రెండు గంటలకు అధికారులతో మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేయాలని ఆదేశాలు జారీ చేస్తూ సమీక్షలు నిర్వహించారు.ముండ్లమూరు మండలం పులిపాడు వాగు గర్జించడంతో కొందరు అయ్యప్ప భక్తులు గ్రామ శివారులోని ఆలయంలో ఆగిపోయారు. ఈ సమాచారం అందుకున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్లు సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి వారిని సురక్షిత ప్రాంతాలకు డాక్టర్ లక్ష్మి, లలిత్ సాగర్ చేర్చారు. తుఫాన్ తాకిడి నుండి దర్శి ప్రాంతాన్ని రక్షించేందుకు ప్రతి నిమిషం నిరంతరాయంగా పనిచేశారు. బుధవారం దర్శి పట్టణంలో అద్దంకి రోడ్డు లోని పోలేరమ్మ దేవస్థానం వద్ద రోడ్డు పై నీరు నిచిపోగా అధికారులతో మాట్లాడి సమస్యను





పరిషరించారు.దర్శి పట్టణం లోని రెడ్డి కాంప్లెక్స్ వద్ద జోము కాలువ పొంగి పొర్లు రోడ్డు పై నీరు ప్రవాహాన్ని పరిశీలంచి శాశ్వత పరిష్కారం చేయాలనీ ఆర్ అండ్ బి మున్సిపల్ శాఖా అధికారులకు చూచనలు చేసారు. పట్టణం అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి వారికీ ఆహారం అందజేసారు. దర్శి మండలం వెంకటాపురం గ్రామం వద్ద తుఫాన్ తాకిడికి వాగు పై బ్రిడ్జి పూర్తి డ్యామేజ్ కాగా పరిశీలించారు. దర్శి పట్టణం శివరాజ్ నగర్ లోని శివారు ప్రాంతంలో గుడిసెలలో ఉంటున్న వారికి భోజనం ప్యాకెట్లను చేసారు. తాళ్లూరు మండలం తోట వెంకన్న పాలెం లో ఇద్దరు వృద్ధులు ఇళ్లల్లో నీటిలో ఉండిపోయారు అది తెలుసుకున్న డాక్టర్ లక్ష్మి ఆ గ్రామ టిడిపి నాయకుల సహాయంతో వెంటనే వారికి ఆహారాన్ని ఏర్పాటు చేయడం ఆమె బాధితులకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆ గ్రామ టిడిపి నాయకులను డాక్టర్ లక్ష్మీ అభినంది ంచారు. అనేక ప్రాంతాలలో పర్యటించి బాధితులకు అండగా నిలిచారు. తుఫాను తాకిడితో దర్శి నియోజ కవర్గంలో రైతాంగానికి తీరని నష్టం జరిగిందని దృష్టికి వచ్చిందన్నారు. వరి, పత్తి ముఖ్యంగా పొగాకు, మిర్చి పంటలు వర్షం బీభత్సానికి కొట్టుకుపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణమే వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలపై నివేదికలు సిద్ధం చేసి జిల్లా అధికారులకు పంపాలని ప్రభుత్వం రైతులు కండగా ఉంటుందని డాక్టర్ లక్ష్మి స్పష్టం చేశారు. పొలాల్లో నీళ్లు నిలబడడం, అదేవిధంగా కొట్టుకుపోవడం, నీట మునగలతో పంట నష్టపోవాల్సి వచ్చిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దర్శి చుట్టుపక్కల వస్తున్న వాగులు గుండ్లకమ్మ నది, చెరువులు, కాలువలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ లక్ష్మీ అప్పటికప్పుడు సూచనలు చేస్తూ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా ప్రజలను కాపాడగలిగారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి తో పాటు దర్శి సిఐ వై. రామారావు, దర్శి మండల తాసిల్దార్ ఎం. శ్రావణ్ కుమార్, దర్శి మున్సిపల్ కమిషనర్ వై.మహేష్, దర్శి ఎస్ఐ ఎం.మురళి, విధ్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బి ఇరిగేషన్, మున్సిపల్ శాఖా అధికారులు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, వార్డ్ కౌన్సిలర్లు, నియోజకవర్గం లోని వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.



## తుఫాన్ బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్న్యూస్: మోంతా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన దేవాంగపురి గ్రామపంచాయతీ పరిధిలోని బీవీ సుబ్బారావు కాలనీ, కృపా నగర్ ఎస్టీ కాలనీ ప్రాంతాలను చీరాల ఎమ్మెల్యే మద్దూలూరి మాల కొండయ్య పరిశీలించారు. ప్రభావిత కుటుంబాల ఇళ్లలోకి వర్షపు నీరు చేరిన పరిస్థితిని ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అవసరమైన సౌకర్యాలు, సహాయక చర్యలు తక్షణమే అందేలా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చీరాల టీడీపీ ఇంచార్జి మద్దూలూరి మహేంద్రనాథ్, చీరాల ఏఎమ్సీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, స్థానిక నాయకులు సిద్ది బుచ్చేస్వరరావు, పృథ్వి లలిత మోహన్, పంచాయతీ సెక్రటరీ మందలపు శ్రీనివాసరావు, సజ్జా రేణుక, బండారు వెంకట సుబ్బారావు, నాసిక శివాజీ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఆపదలో ఆదుకునే వారే నిజమైన సేవకులు ఎమ్మెల్యే

చీరాల, మేజర్న్యూస్: చీరాల మండలం దేవాంగపురి పంచాయతీలోని బట్ట వెంకట సుబ్బారావు కాలనీలో నీట మునిగిన ఇళ్లను బుధవారం ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా నిరాశ్రయులైన 150 మందికి బట్ట మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ వారు పేదలకు, నిరాశ్రయులైన వారికి చేస్తున్న అన్నదాన కార్యక్రమాలను అభినందించారు. కుందేరు ప్రక్కన ఇళ్ళ నిర్మాణం చేయడం వల్ల నీట మునుగుతున్నాయని అన్నారు, కుందేరుకు కరకట్ట నిర్మాణం , పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్ రావు, సీనియర్ టిడిపి నాయకులు సిద్ధి వెంకట బుచ్చే శ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, పాస్టర్ రాజు, బిజెపి నాయకులు నాసిక శివాజీ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పృథ్వి లలిత మోహన్, ఉపాధ్యాయులు పింజల శ్రీనివాసరావు, గుత్తి పరంజ్యోతి, సీతారామయ్య, నాయకులు పాల్గొన్నారు.



## జల ఉధృతిని పరిశీలన

బేస్తవారిపేట, మేజర్న్యూస్: మండలంలోని పాపాయపల్లి వద్ద గల పీతిలేరు వాగు ఉధృతిని పరిశీలించారు బేస్తవారిపేట నుండి ఒంగోలు పోయే రహదారిలో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. తదుపరి సోమవారిపేట సమీపంలోని చీతిరాల కతువను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ పానకాలరావు మండల తహసిల్దార్ జితేంద్రకుమార్ ఎంపీడీవో ఏవి రంగనాయకులు కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

కొల్లూరు, మేజర్న్యూస్: కొల్లూరు మండలంలో ఉన్న పునరావాస కేంద్రాలను బాపట్ల ఇంచార్జి మంత్రి, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. బుధవారం పునరావాస కేంద్రంలో ఉన్న తుపాను బాధితులతో పార్థసారథి మాట్లాడారు. ప్రజలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, త్రాగునీటి సౌకర్యం తదితర అంశాలపై అధికారులను, బాధితులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం క్రాప అడ్డ రోడ్ సమీపంలోని పంట పొలాలను పరిశీలించి, తుపాను కారణంగా



రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని అంచనా వేశారు. కొల్లూరు గ్రామంలో సమావేశం నిర్వహించి తుపాను నష్టాల పై అధికారులతో సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్న్యూస్: అద్దంకి నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం సాయంత్రం పర్యటించారు. మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా కొరిశపాడు మండలం, పి. గుడిపాడు గ్రామాన్ని సందర్శించారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ఉద్యాన పంటలను పరిశీలించిన మంత్రి రైతులతో మాట్లాడారు. పంటల నష్టాలపై వివరాలు తెలుసుకున్నారు. నష్టాలను సక్రమంగా అంచనా వేసి, బాధిత రైతులకు తగిన పరిహారం అందించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం



రైతు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. రైతులు ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని, పంటల పునరావాసం కోసం అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు.



## అధైర్యపడొద్దు అండగా ఉంటా

- నష్ట పోయిన ప్రతి రైతుకు పరిహారం అందే విధంగా కృషి చేస్తా
- దెబ్బతింటున్న పంటలను పరిశీలించిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్న్యూస్: మొంథా తుఫాన్ వలన గత నాలుగు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దెబ్బతిన్నటువంటి పంటలను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. పత్తి పంటను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి గొట్టిపాటి లక్ష్మీ చందలూరు బసిరెడ్డిపల్లి గ్రామాలలోని పత్తి పంటను పరిశీలించారు. అనంతరం రైతులతో పంట నష్టం గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పంట నమోదులో రైతులందరూ నమోదయ్యేలా చూసి ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు. రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని అధైర్య పడద్దని డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.













# మేమున్నాం..

- ఆపత్కాలంలో అండగా ప్రజాప్రతినిధులు
- ముందస్తు చర్యలతో తప్పిన ప్రాణ, ఆస్తినష్టం
- ప్రజలతోనే మమేకంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకగణం
- క్షేత్రస్థాయిలో కలియతిరుగుతున్న నేతలు, అధికారులు
- వర్షాన్ని సైతం లెక్క చేయకుండా సహాయక చర్యలు
- రేయింబవళ్లు పరిస్థితులపై ఆరాలు, అధికారులతో సమీక్షలు
- ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులకు భరోసా
- అవసరమైన చోట పునరావాస కేంద్రాలకు తరలింపు
- ప్రజలను అప్రమత్తం చేసిన జిల్లా అధికారులు

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాపట్ల జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం బాపట్ల నియోజకవర్గంలోని వేమూరు, బాపట్ల, చీరాలలో తుఫాను వల్ల దెబ్బతిన్న వరి, మిర్చి పంటపొలాలను రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి కోలుసు పార్థసారథి మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు,వేగేశన నరేంద్ర వర్మ, ఎమ్మెల్యే కొండయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను ప్రభావాన్ని 36 గంటలముందు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్.టి.జి.ఎస్ ద్వారా నియోజకవర్గ స్థాయి మండల స్థాయిలో పర్యవేక్షించారని ఆయన చెప్పారు. తుఫాను కొంతమేర ప్రజలను నష్టపరిచి నప్పటికీ ఎక్కడ కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగలేదని మంత్రులు తెలిపారు.

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా యంత్రాంగం రౌండ్ ది క్లాక్ పనిచేసి తుఫాన్ ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవడంతో పాటు ప్రాణ ఆస్తి నష్టాన్ని నివారించడం జరిగిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఒంగోలు నగరంలోని జవహర్ నవోదయ విద్యాలయం తరగతి గదులు, వంట రూములు నీట మునగడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతుండటంతో బుధవారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరావులు అధికారులతో కలసి సందర్శించారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జిల్లాలో మొత్తం 70 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 4 వేల మంది లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింద న్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లా డుతూ ముంపు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుంటా త్వరితగతిన నీటిని తొలగించే ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### పర్యటించిన మంత్రులు



### ఇబ్బందులు రానివ్వొద్దు: ఎమ్మెల్యే జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: వరదకు గురైన కాలనీల్లో సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. నగరంలోని వరద ప్రవాహ ప్రాంతాల్లో దామచర్ల విస్తృతంగా పర్యటించారు. 19వ డివిజన్ హౌసింగ్ బోర్డులోని నవోదయ స్కూల్‌ను మంత్రి స్వామి, కలెక్టర్ పి. రాజాబాబుతో కలిసి పరిశీలించారు. అనంతరం 17వ డివిజన్ పెళ్లూరు చెరువు ప్రాంతం, 3వ డివిజన్ పాపా కాలనీ, 3వ డివిజన్ బలరాం కాలనీ, 2వ డివిజన్ కేసరాజుగుంట, 50వ డివిజన్ జయప్రకాశ్ కాలనీ, 43వ డివిజన్ కర్నూల్ రోడ్డు విరాట్ నగర్, 49వ సత్యనారా యణపురం కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ఎమ్మెల్యే దామచర్ల వెంట ఒడా చైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, టిడిపి నాయకులు, డివిజన్ నేతలు, కార్యకర్తలు, మున్సిపల్ అధికార, సిబ్బంది ఉన్నారు.

### 1.13 లక్షల క్యూసెక్కులు విడుదల

మద్దిపాడు, మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి సుమారు 1.13 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఈ దృష్ట్యా దిగువన పరివాహక ప్రాంతంలో ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ జయంత్ బాబుతో కలిసి బుధవారం గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలిం చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం, నీటిని దిగువకు విడుదల చేస్తున్న తీరు, పరివాహక ప్రాంత ప్రజలను, రైతులను అప్రమత్తం చేసిన విధానం, ప్రాజెక్టు వద్ద సందర్శకులను నియంత్రిం చేందుకు చేపట్టిన భద్రత చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అప్పటికప్పుడే పరివాహక ప్రాంత మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాజెక్టు ఎస్ఈ అబూత్ అలీమ్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి, మండల స్పెషల్ ఆఫీసర్ మార్కెటింగ్ ఏడి వరలక్ష్మి, ఎంపీడీవో జ్యోతి, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే ఇంటూరి సుడిగాలి పర్యటన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను నేపథ్యంలో మండలంలోని మన్నేటికోట, కరేడు, చాకిచర్ల పంచాయతీల్లోని పునరావాస కేంద్రాలను కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. పునరావాస కేంద్రాల్లో అందుతున్న సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ అవసరం వచ్చినా తక్షణం స్పందించే విధంగా పని చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడపాటి సుధాకర్, తహశీల్దార్ టి.శ్రీనివాసులు, విద్యుత్, పోలీసు అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# మొంథా తుపాను బీభత్సం

- మండల వ్యాప్తంగా వాగులు ఉధృతంగా ప్రవాహం
- పలుచోట్ల రాకపోకలకు ఇబ్బందులు
- విద్యుత్ సరఫరా అంతరాయం, తాగునీటి సమస్యలు
- సహాయక చర్యలు మండల అధికారులు




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ బీభత్సంతో పుల్లలచెరువు మండలం స్తంభించింది. మండల వ్యాప్తంగా వాగులు ఉప్పొంగి పొర్లిపోవడంతో కొన్ని చోట్ల రోడ్లు మునిగిపోయాయి. చెరువులు నిండు కుండలాగ మారి పరిసర గ్రామాలలోని రహదారులను, పంటపొలాల్లో నీరు ముంచెత్తింది. పలు గ్రామాలు బయటి ప్రపంచంతో సంబంధాలు కోల్పోయాయి. రోడ్లపై నీరు ఉరకలేస్తూ రాకపోకలను అడ్డుకుంది. పంట పొలాలు నీటమునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో కొన్ని ప్రాంతాల్లో నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం, తాగునీటి సమస్యలు ప్రజలను మరింత ఇరకాటంలోకి నెట్టాయి. అధికారులు తక్షణ చర్యలు ప్రారంభించి సహాయక బృందాలను ప్రభావిత గ్రామాలకు పంపారు. ప్రకృతి ఆగ్రహం నుంచి పుల్లలచెరువు మండలం త్వరగా కోలుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ఎస్ఐ సంపత్‌కుమార్ సమయస్ఫూర్తి

**- వాగు ఉధృతికి బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులకు అండగా పోలీసులు**

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో పుల్లలచెరువు మండలంలోని ఎర్రగొండపాలెం–హైదరాబాద్ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. నల్లమల అడవుల్లో వాగులు పొంగిపోవడంతో రహదారిపై నీరు చేరింది. ఈ సమయంలో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న 9 బస్సులు (7ఆర్టీసీ, 2 ప్రైవేట్ ట్రావెల్స్) అక్కడే ఆగిపోయాయి. బస్సులలో ఉన్న ప్రయాణికులు రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఈ విషయం తెలుసుకున్న పుల్లలచెరువు ఎస్ఐ సంపత్‌కుమార్ తెల్లవారుజామునే సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హైవే వర్క్స్ నిర్వాహకులతో సంప్రదించి జెసిబీలు, టిప్పర్లు ఏర్పాటు చేయించి రహదారి శుభ్రపరచి బస్సులను సురక్షితంగా ఎర్రగొండపాలెం వైపు తరలించారు. ప్రయాణికులకు టిఫిన్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించారు. పుల్లలచెరువు పోలీస్‌స్టేషన్ హద్దులు దాటి పల్నాడు జిల్లాలో జరిగిన ఈ ఘటనపై కూడా ఎస్ఐ సంపత్‌కుమార్ వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టడం స్థానికులు ప్రశంసలతో ముంచెత్తారు.



## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన జెసి

రేపల్లె, మేజర్‌న్యూస్: పునరావస కేంద్రాలలో ఉంటున్న ప్రతి ఒక్కరూ అధికారులు చెప్పేంతవరకు ఇక్కడే ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన సూచించారు బుధవారం తుఫాను ప్రభావంతో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఎలాంటి అపోహాలు నమ్మవద్దని కేంద్రాలలో సమయానికి ఆహారం వైద్యం అందిస్తారని ఆమె తెలిపారు కేంద్రాల చుట్టుపక్కల పారిశుధ్య సమస్య తలెత్తకుడా బ్లీచింగ్ చల్లాలని ఆమె సూచించారు ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ జాయింట్ కలెక్టర్ తో ప్రత్యేకంగా నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించారు ఈ పర్యటనలో ఆర్డీవో రామలక్ష్మి తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవి బాబు, ఆర్ఐ పెదలంక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులను పరామర్శించిన జడ్పిటిసి సుబ్బయ్య




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావానికి నిజాంపట్నంలోని ఏర్పాటు చేసిన పునారవాస కేంద్రాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం జడ్పిటిసి సభ్యులు నర్రా సబ్బయ్య సందర్శించి కేం ద్రా లలో గత రెండు రోజుల నుండి కుటుంబ సభ్యులతో తలదాచుకుంటున్న వారిని ఆయన పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు మీకు సరైన సమయంలో మౌలిక వసతులు కల్పించి ఆహారాన్ని అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వారికి తీసుకువచ్చిన బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. అక్కడనుండి ఆమదాలపల్లి పంచాయతీని సందర్శించి తుఫానుకు పడిపోయిన గృహాలను పరిశీలించారు. అలాగే ఈ రెండు గ్రామాల్లో తుఫాను ప్రభావంతో నీటమునిగిన వరి పైరు పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులతో ఆయన మాట్లాడుతూ మీరెవరు అధైర్యపడవద్దన మీకు కలిగిన నష్టాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానీ సత్య ప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షులు మైలా నరేష్ యాదవ్, టిడిపి నిజాంపట్నం టౌన్ పార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబు, బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పచ్చ పట్ల గంగరాజు, కార్యదర్శి స్రవంతి, వీఆర్వో నాగలక్ష్మి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తుపాను బాధితులకు సరుకులు పంపిణీ



కర్లపాలెం, మేజర్ న్యూస్.మాజీ సైనికులు అబ్దుల్ రజాక్ జ్ఞాపకార్థం గా గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామానికి నిరుపేదలకు ఎంతో సహా సహాయ సహకారాలు అందిస్తున్నారు .ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలో ముందా తుఫాన్ రావడంతో బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామపంచాయతీలో గృహాల వద్ద నీరు నిలిచిపోయి నిరుపేదలు అవస్థలు పడుతున్నారు వారికి రోజు వారి కూలీ కూడా రావడం దిగనంగా ఉంది. ఈ విషయం తెలుసుకున్న హైదరాబాదు వలి సహకారంతో పదిమంది నిరుపేదలకు నిత్య సరుకులు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు కూడా నిరుపేదలను గుర్తించి వారికి చేయూత కల్పించి నిరుపేదలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్ నయిముల్లా, షేక్ సత్తార్ , సయ్యద్ బుడా తదితరులు ఉన్నారు..



## పైరు నష్టపోకుండా యాజమాన్య పద్ధతులు పాటించాలి: జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోని ఐలవరం గ్రామంలోని వరి పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు.మొందా తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పైరును బుధవారం సందర్శించి,పంట రక్షణకి తక్షణమే చేపట్టాల్సిన చర్యలను రైతులకు వివరించి చెప్పారు. పొలంలో నీరు నిలవకుండా నీటిని బయటకి పంపించాలని చెప్పారు.పైరు పడిపోయిన పరిస్థితిలో,కట్టలుగా కట్టాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వరి పూత దశలో ఉన్నందున, చేను పరిస్థితిని మరియు పురుగు తెగుళ్ల ఉధృతిని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.బ్యాక్టీరియా ఎండాకు తెగులు కనిపిస్తే ప్లాంటోమైసిన్ 1మి.లీ/లీటరు,కొసైడ్(కాపర్ హైడ్రాక్సయిడ్)2 గ్రా,లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని కోరారు.నీరు తగ్గిన తరువాత హెక్సాకోనజోల్ 400 మి.లీ,ఎకరాకు పిచికారి చేసుకోవటం ద్వారా మానిపండు తెగులు వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు.ప్రస్తుత తుఫాను వల్ల మండలం లో 4107 యకరాల విస్తీర్ణంలో వరి పంట నీట మునిగిందని,4050 మంది రైతులు ప్రభావితమయ్యారు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు డా.బి.కృష్ణవేణి,డా.యన్. కామాక్షి,ఏడిఏ,రేపల్లె ఏ.లక్ష్మి,ఏ ఓ బి. బ్రహ్మరెడ్డి మరియు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పశు ప్రాణ చావిడిల నష్టం అంచనా వేయాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: మంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలు ప్రకారం నియోజకవర్గ పరిధిలో పశు సంవర్ధక శాఖ వారి తరుపున ప్రతి గ్రామం లో జరిగిన పశు ప్రాణ నష్టం పశువులు చావిడి లు నష్టం కూడా నమోదు చెయ్యాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్. బెల్లంకొండ నాంచారయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరిత గతిన ఎన్యూమరేషన్ టీమ్స్ ప్రతి గ్రామానికి ఒకటి ఏర్పాటు చేసి ఎన్యూమరేషన్ 9:00 గంటల నుండి స్టార్ట్ చేయవలిసినది గా సిబ్బంది కి సూచనలు జారీ చేశారు. ఎన్యూమరేషన్ జరిగేవరకు చనిపోయిన పశువులను,/గొర్రెలు, మేకలును అక్కడ నుండి తీయ్యవద్దని రైతులకు తెలియ్యచేశారు. ప్రతి పాడి రైతు తమకు జరిగిన పశు నష్టాన్ని తమ గ్రామానికి వచ్చిన పశు సంవర్ధక ఎన్యూమరేషన్ టీం కి తెలియచేసి పేర్లు నమోదు చేసుకోవాల్సినదిగా కోరుచున్నారు.ఎక్కడైనా రైతులు పశు నష్టం జరిగి ఏదయినా సమస్యలు వస్తే వెంటనే రేపల్లె మండల పశువైద్యాధికారి డాక్టర్. ప్రవీణ్ కుమార్ ని నిజాంపట్నం మండలం లో డాక్టర్ హేమాప్రియని సంప్రదించాలని సూచించారు.

## అండగా కూటమి ప్రభుత్వం



బాపట్ల మేజర్ న్యూస్: మొంథా తుఫాన్ కారణంగ బాపట్ల సూర్య లంక అంజనీయస్వామి ఆలయం వద్ద గల ఇళ్ళనీ స్వయంగా సందర్శించి వారి ఇబ్బందులను తెలుసుకొని వారికి మనోధైర్యం నింపిన బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్, అనంతరం పునరావస కేంద్రాలలో ప్రజలకి బ్రెడ్, బిస్కెట్లు, వాటర్ బాటిల్ పంచి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.




## మండలంలో 1060 హెక్టార్ల పంట నష్టం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ గ్రామాలలో తుఫాన్ కారణంగా మొక్కజొన్న, పత్తి, సజ్జ, వరి పంటలు దెబ్బతిన్నాయని మొత్తం మండలంలో 1060 హెక్టర్లలో పంటలు దెబ్బతిన్నాయని ప్రాథమిక నష్ట నివేదికలపై అధికారులకు పంపించడం జరిగిందని వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్ తెలిపారు. తుఫాన్ తర్వాత పంట చేలలో నీరు నిలవ కుండా బయటకు వెళ్లే మార్గాలు అన్వేషించాలని ఆయన రైతులకు తెలిపారు.



## బాధితులను ప్రభుత్వం పట్టించుకోవట్లేదు కోన

బాపట్ల, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావిత ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన వైఎస్ఆర్సీపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిసందర్భంగా పట్టణంలోని 11వార్డ్ తుఫాన్ బాధితులను బుధవారం పరామర్శించి, నీట మునిగిన ఇళ్లల్లో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లాడి మనో ధైర్యాన్ని నింపారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పట్టించుకునే నాధుడే లేడని ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సందర్భంగా పట్టణ వైఎస్ఆర్సీపి అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు ఉదారతనం చాటుకున్నాడు 500 మందికి అల్పాహారం అందజేశారు ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామని చాటిచెప్పారు.వారు వెంట పట్టణ వైఎస్ఆర్సీపి అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు వైఎస్ఆర్సీపి పార్టీ వికలాంగుల అధ్యక్షుడు చల్లా రామయ్య మాల్యాద్రి పేర్లీ రంజిత్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఇంకొల్లు పోలీసులు

ఇంకోలు , మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం కొణికి గ్రామపంచాయతీ పరిధిలోని కట్టవారి పాలానికి చెందిన టి. కీర్తి పురిటి నొప్పులతో ఇబ్బందులు పడుతుండడంతో వరద ప్రభావంతో108 వాహనం గ్రామానికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో సమాచారం అందుకున్న ఇంకొల్లు ఎస్సై సురేష్ ఏఎన్ఎంల సహాయముతో కీర్తిని పోలీస్ జీపులో ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కీర్తి ఇద్దరు కమల పిల్లలకు జన్మనిచ్చింది. తల్లి కీర్తి ఇద్దరూ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని మెరుగైన వైద్యం కోసం వీరిని ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కి తరలిస్తున్నామని వైద్యులు తెలిపారు. సకాలంలో స్పందించి గర్భిణీ స్త్రీని హాస్పిటల్ కీ తరలించిన ఎస్సై సురేష్ ను ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించారు.



## సరుకులు పంపిణీ చేసిన వైసిపి నాయకులు

చీరాల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా వరద ముంపుకు గురైన చీరాల మండలంలోని పాతచీరాల పంచాయతీ పరిధిలోని బాధిత కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు బక్క అద్దంకి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది.ముంపు ప్రభావంతో ఇళ్లలో ఇరుక్కుపోయిన కుటుంబాలకు ఆహారం, బియ్యం, కూరగాయలు, తాగునీరు వంటి అవసరమైన వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా అద్దంకి రెడ్డి మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అష్టదిగ్బంధనంతో కుచించుకుపోయిన కాలువలు







బల్లికురవ మేజర్‌న్యూస్: ప్రకృతి ప్రకోపం మొంథా తుఫాను రూపంలో బల్లికురవ మండలాన్ని జల వలయంతో అష్టదిగ్బంధం చేసింది. మంగళవారం రాత్రి ఒక్కరోజు కురిసిన వర్షానికి పరిస్థితి ఇలా ఉందంటే మరికొన్ని రోజులు కురిస్తే ఎలాంటి పరిస్థితి ఏర్పడుతుందో ఊహించటానికి కష్టంగా ఉంటుంది.ఎక్కడికక్కడ ఆక్రమణలతో పుడమి తల్లి కనుమరుగు కావడంతో,వర్షపు నీరు ఎటుపల్లం ఉంటే అటే పరుగులు వేసింది.బల్లికురవ మండలానికి నాలుగు వైపులా గంగమ్మ వరద రూపంలో పరుగులు పెట్టడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లే మార్గాలు మూసుకుపోయాయి.తాసిల్దార్ రవి నాయక్,ఎంపీడీవో కుసుమకుమారి,సిఐ వెంకట్రావు,ఎస్సై నాగరాజులు గత మూడు రోజులుగా కంట మీద కునుకు లేకుండా వరద ప్రభావిత ప్రాంతాలలో కలియ తిరుగుతూ ప్రజలలో అవగాహన కల్పిస్తూనే ఉన్నారు.బల్లికురవ,మార్టూరు బల్లికురవ, అద్దంకి,బల్లికురవ– కొమ్మలపాడు, చెన్నుపల్లిబి కొండాయపాలెం, రహదారులలో ఎక్కడికక్కడ చెరువుల అలుగులు పొంగి ప్రవహిస్తున్నాయి.ఈ కారణంగా రహదారుల పైకి వరద నీరు చేరటంతో అధికారులు ఆ మార్గాలలో ప్రయాణాన్ని నిలిపివేశారు.సంబంధిత విఆర్వోలు, సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించి తాసిల్దార్, ఎంపీడీవో,ఎస్సైలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తు న్నారు. పునరావాస కేంద్రాలలో వ్యవసా య కూలీలకు ఉదయం నుండి సాయంత్రం వరకు భోజనం వసతి ఏర్పాట్లు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకు న్నారు.బల్లికురవ మండల కేంద్రంలో నాలుగు వైపులా ఆక్రమణలతో వాగులు సైతం పూడిపో వడంతో నివాస గృహాల లోకి నీరు చేరింది. బల్లికురవ, సంతమాగలూరు రహదారిలో ఆర్ అండ్ బి స్థలం లో నీళ్లు వెళ్ళే స్థానంలో కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడంతో వరద నీరంతా గొట్టిపాటి శేషగిరిరావు ఎస్ టి కాలనీలోని నివాసగృహాల్లోకి చేరింది.వరద నీటిలో పాములు రావటంతో నివాస గృహాలలోని మహిళలు, చిన్నారులు,ఆందోళనకు గురయ్యారు. నక్కబొక్కలపాడు వెళ్లే రహదారిలో ఊర వాగు పూర్తిగా ఆక్రమణతో కనుమరుగయింది.ఫలితంగా వరద నీరు ఉధృతి పెరిగింది.అదేవిధంగా కొండాయపాలెం,చెన్నుపల్లి గ్రామాల మధ్య గ్రామానికి పడమర వైపు నుండి తూర్పు వైపుకు ఉండే కాలవ కనుమరుగు కావడం,గ్రామానికి దక్షిణం వైపున ఉన్న పురాతన చెరువుల స్థానంలో గ్రానైట్ డంపింగులు ఏర్పాటు చేయడంతో,ఎగువ ప్రాంతంలోని కొండనీరు మొత్తం గ్రామంలోకి చేరి రాకపోకలు నిలిచిపోయాయి. కొప్పెరపాడు ఎస్సీ కాలనీ మొత్తం వరద నీటితో మునిగిపోయింది.కొన్ని కొని దేన లో అత్యంత పురాతనమైన శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయ శిఖరం కూలిపోయింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి గ్రామంలోనూ ఒక్కరోజు వర్షానికి జనం తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ఆక్రమణల విషయంలో స్పందించక పోతే వారం రోజులు తుఫాను ముసిరితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించడానికే కష్టంగా ఉంటుంది.

### వరి, పత్తి, మొక్కజొన్న పంటలు 650 హెక్టార్ల మేర నష్టం

బల్లికురవ, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా మండలంలో వరి, పత్తి, మొక్కజొన్న పంటలలో 650 హెక్టార్ల మేర పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలియజేశారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో నీట మునిగిన వరి పంటను, నీరు నిలిచిన మొక్కజొన్న, పత్తి పంటలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామాల వారీగా ప్రాథమికంగా పంట నష్టం అంచనాలను రూపొందించినట్లు ఆయన తెలిపారు. కోతకు వచ్చిన మొక్కజొన్న పంట పంట నేల కరిచి మొలక ఎత్తే ప్రమాదం ఉందన్నారు. ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉంటూ, పంటలను రక్షించుకునేందుకు తమ వంతు సహకారం అందజేయాలన్నారు.

## తెగుళ్ళ ఉధృతిని బట్టి చర్యలు తీసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: మండల గ్రామాల్లో ప్రస్తుతం మొంథా తుఫాను ప్రభావం వల్ల పైరులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.కృష్ణ వేణి, డాక్టర్ యన్ కామాక్షి రైతులకు బుధవారం తగు సూచనలు ఇవ్వడం జరిగింది. రేపల్లె మండల పరిధిలోని పెనుమూడి చుట్టుపక్కల గ్రామాలలోని వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.కృష్ణ వేణి మాట్లాడుతూ వరి పొలాల్లో నీరు నిలబడినట్లయితే ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటికి పంపించాలన్నారు. వరి వంట ఎదుగుదల దశలో ఉన్నట్లయితే మురుగునీటిని బయటికి పంపిన తర్వాత ఎకరానికి 30 కిలోల యూరియా,15 కిలోల పొటాష్ ఎరువులను పై పాటుగా వేయాలన్నారు. వరి గింజ పాలు పోసుకునే దశలో ముంపు సంభవించినట్లయితే నీటిని వెంటనే బయటికి పంపించి పడిపోయిన పైరును పైకి లేపి కట్టలు కట్టాలన్నారు. ధాన్యం రంగు మారకుండా ఉండడానికి ఎకరానికి 200మిల్లీలీటర్ల ప్రొపికోనాజోలు పిచికారి చేసుకొని,పంట ధాన్యం గట్టి పడే దశ నుండి కోత దశలో ఉన్నట్లయితే వంటలో విత్తనం మొలకెత్తకుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణాన్ని అనగా లీటర్ నీటికి 50 గ్రాముల సాధారణ ఉప్పు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.దీనివలన ధాన్యం మొలకెత్తడాన్ని, ధాన్యం రంగు మారడాన్ని నివారించు కొనవచ్చున్నారు. పైరు ఏ దశలో ఉన్నా నేలకు ఒరిగినట్లయితే ముందుగా పంటను కట్టలు కట్టుకొని వీలైనంత త్వరగా మురుగు నీటిని బయటకు పంపించుకుని పంటను సంరక్షించుకోవాలని తెలియజేశారు. రైతులు చేను యొక్క పరిస్థితిని బట్టి పురుగు తెగుళ్ల ఉధృతిని బట్టి సరి అయిన సస్య రక్షణ చేపట్టాలి. వరద ముంపుకు గురైన పొలాలకు ఎండాకు తెగులు, మానిపండు తెగులు, ఆకు ముడత పురుగు దోమ పోటు అధికంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు పాటించి మందులు పిచికారి చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయసహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి మండల వ్యవసాయ అధికారి ఏ మహేష్ బాబు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులు పాల్గొన్నారు.



## చెరువులు, వాగులను పరిశీలించిన అధికారులు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో తుఫాను ప్రభావానికి ఉదృతంగా ప్రవహించిన వాగులు మరియు అలుగులు పారిన చెరువులను బుధవారం మండల సైక్లోన్ ప్రత్యేక అధికారి ఆర్ఐఓ ఆంజనేయులతో కలిసి ఎంపీడీవో ఎస్.సత్యం, తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మిలు ఆయా ప్రాంతాలను విస్తృతంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తాటిచెర్ల తాడేమ్మచెరువు అలాగే మోటు లోని నీరు చేరిన బీసీ కాలనీ సెంటర్, ద్వారకచర్ల నల్లవాగు, బాదినేని పల్లె సమీపంలోని పులి వాగు అన్నింటినీ పరిశీలించి స్థానికంగా ఉన్న అధికారులతో సమీక్షించడం జరిగింది. తుఫాను తీరం దాటడంతో బుధవారం నాడు మండలంలో ఎటువంటి వర్షం లేకపోవడంతో, వాగుల ప్రవాహ ఉదృతి తగ్గిందని, కానీ రాత్రి ఒకవేళ వర్షం కురిసినట్లయితే పరిస్థితికి తగ్గట్లు సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లు, పనిచేయని మోటార్లు ఎక్కడికి అక్కడ వెంబడే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి, ప్రజలకు ఎటువంటి కొరత లేకుండా చూసుకోవాలి అని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, పిఆర్ఏఈ ఈరయ్య, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మొంథా తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం: ఎంపిపి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుంటుందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎంపీపీ కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆశ్రయం పొందు తున్న నిర్వాసితు లకు ఆర్థిక సహాయం, ప్రభుత్వం పంపిణీ చేస్తుంది.బాధితులు ఎవరు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలిచి ఆదుకుంటుందని స్పష్టం చేశారు. జడ్పిటిసి సభ్యులు మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులందరూ సమన్వయంతో మండలంలో ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, హనుమారెడ్డి, తాసిల్దార్ బి.రమణారావు, ఎంపీడీవో అజిత, డాక్టర్ మౌనిక, డాక్టర్ ప్రవీణ్ కుమార్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంప్ హౌస్లో చిక్కుకున్న సిబ్బందిని కాపాడిన రెస్క్యూ బృందం

అద్దంకి, మేజర్‌న్యూస్: పురపాలక మంచినీటి విభాగంలో పని చేస్తున్న సిబ్బంది బాబూరావు, నరేంద్ర, శివదుర్గలు వరద ప్రవాహ ఉధృతిని అంచనా వేయలేక పంపు హౌస్ వద్ద చిక్కుకుని ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసు, రెవిన్యూ, పురపాలక అధికారులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ముగ్గురు గజ ఈతగాళను పడవపై పంపుహౌస్ వద్దకు పంపారు. అందరూ కలిసి పడవపై కూర్చొనే సమయంలో అది కాస్తా ఒరిగింది. దీంతో ఆరుగురు చెట్టుకొమ్మల్ని పట్టుకున్నారు మరో రెండు పడవల సాయంతో సిబ్బందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఈ సందర్భంగా చీరాల డీ.ఎస్.పీ ఎం.డి మొయిన్ మాట్లాడుతూ నీటి ఉదృతిని అంచనా వేయడంలో సిబ్బంది విఫలమైనందున ఈ సంఘటన జరిగిందన్నారు. సిబ్బందిని కాపాడిన కుమార్, రెస్క్యూబృందంకు జిల్లా కలెక్టర్ రివార్డు ప్రకటించినట్లు వెల్లడించారు..





**అద్దంకిలో 18.5 సెం.మీ. వర్షపాతం నమోదు....**

మొంథా తుఫాన్ ప్రభావంతో అద్దంకిలో 18.5 సెం.మీ. వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. గుండ్లకమ్మ నది ఉగ్రరూపం దాల్చింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం వారం ఉదయం వరకు విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నియోజకవర్గ ప్రత్యేకాధికారిని/ప్రకాశం జెడ్పీ ఉప సీఈవో పి బాలమ్మ, తహసీల్దార్ జీ శ్రీచరణ్, ఎంపీడీవో బి. వరూధిని, పురపాలక కమిషనర్ డి రవీంద్ర, సీఐ, సుబ్బరాజు తమ సిబ్బందితో విశేష కృషి చేశారు. అందువల్లనే ఎలాంటి ప్రాణనష్టం వాటిల్ల లేదు. విద్యుత్తు సరఫరాకు భారీగా అంతరాయం కలిగినప్పటికీ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహిస్తూ మెరుగైన సేవలు అందించారు. పదిహేను సంవత్సరాల క్రితం 2010 మే నెలలో లైలా తుఫాన్ సంభవించింది. సుమారు 62 సెం.మీ. వర్షపాతం నమోదైంది. తిరిగి మంగళవారం అంతటి వర్షం కురిసినట్లయింది. ఈకారణంగా గుండ్లకమ్మ నదిలో నీటి ప్రవాహ ఉధృతి బుధవారం అంతకంతకూ పెరిగింది. చక్రాయపాలెం వద్ద గుండ్లకమ్మనీరు భవనాశి తటాకం కట్ట వరకు వ్యాపించింది. సాగర్ నీటికి వర్షపునీరు జత కలవడంతో ప్రవాహ ఉధృతి గణనీయంగా పెరిగింది. ఈకారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.



## వరదల్లో చిక్కుకున్న కార్మికుల యోగక్షేమాలపై 'చింతలపూడి' ఆరా

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం మొంథా తుఫాను కారణంగా పొంగిపొర్లుతున్న గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాన్ని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పరిశీలించారు. అనంతరం వరదల్లో చిక్కుకున్న మున్సిపల్ కార్మికుల యోగక్షేమాలు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.



## పునరావాస కేంద్రాల్లో తనిఖీ నిర్వహించిన ఐసిడిఎస్ పిడి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావసకేంద్రాన్ని బుధవారం బాపట్ల జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధామాధవి, అమృతలూరు సిడిపిఓ ఏ లక్ష్మీదేవి లు పరిశీలించారు. కేంద్రంలో ఉన్న బాధితులను పరామర్శించి వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వైద్య శిబిరాన్ని పరిశీలించి వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచిన మందులను గురించి వివరాలను తెలుసుకున్నారు. వీరి వెంట భట్టిప్రోలు సెక్టార్ సూపర్వైజర్ బి సంపూర్ణ, అం గన్వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 31వ తేదీ ఉదయం 11గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వాయల మస్తానమ్మ అధ్య క్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.సురేష్ బాబు బుధవారం తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధి లోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పకుండా హాజరు కావాల్సిందిగా తెలిపారు.

## పొంగిన వాగులు - నిలిచిన రాకపోకలు





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముందా తుఫాన్ ప్రభావంతో కథ నాలుగు రోజుల నుండి భారీ వర్షాల కురిసాయి. దీంతో చెరువులు కుంటలు చెక్కడాములు నిండిపోయా యి. మంగళూరు వేంపాడు మధ్యలో గల చిలకలేరు వాగు పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మారెళ్ళ జమ్మలమడక మధ్య లో గల గుండ్లకమ్మ ఉధృతిగా ప్రవహించటంతో రాకపోకలు ఆటంకం ఏర్పడింది. పులిపాడు వద్దగల చెరువు అలుగు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి శివాలయంలో అయ్యప్ప స్వాములు అక్కడే ఉండి పోగా విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అధికారులతో మాట్లాడి అయ్యప్ప స్వాములను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అదేవిధంగా ఉల్లగల్లు వేముల మధ్య గల వాగు పొంగి ప్రవహిస్తుంది. వేలాది ఎకరాల్లో పంట నీటి మునిగిపోయింది వరిమాగాళ్లు నీట మునిగాయి పొట్ట దశలో ఉన్నవారి పడిపోయింది మొక్కజొన్న నేలకొరిగింది మిరప తోటలో భారీ గాలుల వలన నేలకొరిగాయి.

## అపమాంబపురంలో మంచినీటి ప్లాంట్ ప్రారంభం

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని అపమాంబాపురం గ్రామంలో కీర్తిశేషులు బొమ్మినేని ఆదెయ్య, వెంకమ్మల జ్ఞాపకార్థం నుతనంగా నిర్మించిన మంచినీటి ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం ప్రారంభించారు. రూ. 2.5 లక్షల వ్యయంతో బొమ్మినేని మోహన్ రావు, ఇందిరా దంపతులు ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ప్లాంట్‌ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని తెలిపారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, బొమ్మినేని మోహన్ రావు దంపతులు, బొమ్మినేని మాల్యాద్రి, బొమ్మినేని మాల కొండరాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకటేశ్వర్లు, కోటపాటి రాజా, కోటా చిన్న వెంకటేశ్వర్లు, అనపర్తి శశి మహేశ్వర రావు, కోటపాటి గోపాల్, అడుసుమల్లి చెంచ య్య, అడుసుమల్లి సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## వాగులో చిక్కుకున్న వారిని రక్షించిన పోలీస్,రెవెన్యూ అధికారులు

పర్చూరు మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పర్చూరులో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి... పర్చూరు వాగు ఉధృతంగా ప్రవహి స్తుంది.. వాగు సమీపంలో ఉన్న ఓ ప్రార్ధనా మందిరాన్ని వరద నీరు చుట్టుముట్టింది. ప్రార్ధన మందిరంలో 15 మంది చిక్కుకుపోయారు... ప్రార్ధన మందిరంలో చిక్కుకున్న వారిని పోలీసులు రెవెన్యూ సిబ్బంది ఇసుక బస్తాలు, తాళ్ళ సహాయంతో కాపాడి బయటకు తీసుకొచ్చారు.



## రోడ్డుపై కూలిన చెట్టు తొలగింపు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలలోని తాడివారిపల్లె బైపాస్ రోడ్డు దీని వలన రోడ్డుపై రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న తర్లుపాడు మండల తహసీల్దార్ కె.కె.కిషోర్ కుమార్ తక్షణమే స్పందించారు. తహసీల్దార్ రెవిన్యూ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. సిబ్బందిలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి, వి.ఆర్.ఓ షేక్ షరీఫ్, వి.ఆర్.ఏరఫీ ఉన్నారు. వారు వెంటనే సహాయక చర్యలు చేపట్టి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును విజయవంతంగా తొలగించారు. ఫలితంగా ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా సమస్యను పరిష్కరించారు.

**తర్లుపాడులో పారిశుధ్యపనులు**




తర్లుపాడు గ్రామంలో కోట వీధి, ముస్లిం వీధి, బస్టాండ్ సెంటర్‌లో వర్షం నీరు సరిగ్గా ప్రవహించని మురుగు కాలువలు వద్ద పంచాయతీ కార్యదర్శి టీ సుభాకర్ బాబు, సర్పంచ్ పల్లెపోగు వరాలు పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి మురుగును చెత్తను తొలగించారు.

## తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో మొంథా తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో కరెంటు ఆఫీస్ వెనుక భాగంలో, భగత్ సింగ్ కాలనీలలో అన్నా రాంబాబు నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించి ఆ ప్రాంత ప్రజలకు ధైర్యం చెప్పి ఆ ప్రాంత వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు తగు సలహాలు సూచనలు తెలియజేసి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని జాగ్రత్తలు పాటించాలని కోరిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

**మొంథా తుపాన్ బాధితులకు ఆపన్న హస్తం**

**– ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్**

మార్కాపురం పట్టణంలో మొంథా తుపాన్ ప్రభావంతో వర్షాల కారణంగా జనజీవితం అస్తవ్యస్థలుగా ఎదుర్కొంటున్న పేద ప్రజలకు మాస్టర్ సోషల్ సర్వీస్ తరపున ఆహార ప్యాకేట్లను వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేద ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడు తూ కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడమే తమ నేత నైజం అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురస్తున్న వేళ మార్కాపురం పట్టణంలో పలు ప్రాంతాలు జలమయంగా మారాయని, వాటివల్ల కష్టాలు ఎదుర్కొంటున్న పేదలకు పలు రకాల ఆహార ప్యాకెట్లను వితరణ చేసి ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు.



## తుపాను బాధిత కుటుంబాలకు వైసిపి చేయూత



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని 21వ వార్డులో తుఫాన్ వల్ల ఇబ్బందులు పడుతున్న వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 21 వార్డు ఇంచార్జ్ షేక్ ఖాదర్ భాషా తుఫాన్ బాధితుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ ముస్లింల మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ ఖుద్దుస్ . షేక్ గౌస్ భాషా పఠాన్ భాషా షేక్ కాలేశా తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





## సచివాలయంలో ఎంపిడివో తనిఖీ

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాజుపాలెం గ్రామ పంచాయతీలో గల గ్రామ సచివాలయాన్ని స్థానిక ఎంపీడీవో ఎస్.సత్యం, డిప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావుతో కలిసి బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా తుఫాను తాకిడికి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో నెలకొన్న పరిస్థితులను, ఎదుర్కొన్న సమస్యలను, పరిష్కరించిన మార్గాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వర్షం ఆగిన పరిస్థితుల్లో విద్యార్థులు, పిల్లలు ఎక్కడే కానీ కుంటలు, చెరువుల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని తల్లిదండ్రులకు తగు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. సచివాలయంలోని సిబ్బంది హాజరు పట్టిని, మూమెంట్ రిజిస్టర్ను, రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను ఎప్పటికప్పుడు చేస్తూ ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజలకు అందచేయడానికి బాధ్యతగా విధి నిర్వహించాలని, రికార్డుల నిర్వహణను సక్రమంగా ఏర్పాటుచేసుకోవాలని తెలియజేశారు. సచివాలయ సిబ్బంది డిడిఓకు అందుబాటులో ఉంటూ పైఅధికారులు తెలియ పరిచిన సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ నివేదికలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, పిఆర్ ఏఈ ఈరయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుమలరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగుల వద్ద పటిష్ట చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి పర్యవేక్షణలో మండల అధికార యంత్రాంగం మండలంలోని వాగుల వద్ద పటిష్ట చర్యలు చేపట్టారు. మండలంలోని బొద్దికూరపాడు, మన్నేపల్లి, దారంవారిపాలెం, విఠలాపురం నాగంబోట్ల పాలెం గ్రామా శివారు ప్రాంతంలో ఉన్నటువంటి వాగులు తుఫాన్ ప్రభావానికి పొంగిపొర్లుతున్నాయి. బొద్దికూరపాడు గ్రామంలోని పెద్ద చెరువు మొంధా తుఫాను ప్రభావంతో నిండుకుండలా మారి రిజర్వాయర్ని తలపిస్తూ ప్రమాద భరిత స్థాయిలో అలుగునుండి నీరు పారుతున్నది. స్థానిక ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు, రెవెన్యూ అధికారులు పోలీస్ సిబ్బందితో ఎప్పటికప్పుడు వాగుల దగ్గర పటిష్ట చర్యలు ఏర్పాటు చేసే ప్రజలు ఎవరిని వాగులు వద్దకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## ఆహార ప్యాకెట్లు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని శివారు ప్రాంతాల్లో సోమ, మంగళవారాలు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ఒంగోలులో ఇళ్లకే పరిమితమైన శివారు కాలనీలలో పేదలకు ఆహారం అందించాలని ప్రకాశంజిల్లా కాకతీయ సేవాసమాఖ్య పూనుకుంది. పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుపోయిన జయప్రకాష్‌నగర్, వెంకటేశ్వర నగర్, తదితర కాలనీలలో ఈరోజు సుమారు 250 మందికి టమోటా రైస్, గోంగూర రైస్‌లతో కూడిన ఆహారం ట్రాక్టర్ ద్వారా లోతట్టు ప్రాంతాలకు వెళ్లి అక్కడే ప్లేట్లలో వడ్డించి పేదలకు అందించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు బెజవాడ వెంకట్రావు, మాలెంపాటి కృష్ణారావు, గోరంట్ల శ్రీనివాసరావు, నిడమానూరు హనుమంతరావు, కంచర్ల సుబ్బారావు, చెన్నారెడ్డి శ్రీనివాసరావు, ఆర్ల శ్రీరామమూర్తి, కంచర్ల ప్రసాద్, ముప్పనేని సింగయ్య బాబు, వెలువోలు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# 'మొంథా' తుపానుతో క్షణక్షణం.. భయంభయం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో మొంథా తుఫాన్ తీవ్ర ప్రతాపాన్ని చూపించింది. తుఫాను వలన వచ్చిన భారీ వర్షంతో టంగుటూరు సమీపంలో బాపూజీ కాలనీ వద్ద గల ముసి నది పొంగి పొరలి నీరు పొలాలు భారీగా చేరింది. కాలనీవాసులకు వరద ప్రమాదం లేనప్పటికీ ఈ మధ్యకాలంలో ముసీనది పొంగిపొర్లు పోవడం ఇదే అని కాలనీవాసులు అభిప్రాయపడుతున్నారు. మండలంలోని పొందూరు కొనిజేడు గ్రామాల మధ్య ఉన్న ఇనగలేరు పొంగి రోడ్ల మీదకి నీరు చేరినట్లు పొందూరు గ్రామస్తులు అధికారులకు తెలిపారు. పొందూరు నుండి ఒంగోలు, టంగుటూరు కు రాక పోకలు నిలిచిపోయినట్లు సిపిఎం నాయకులు మోజెస్ అధికారులకు తెలిపారు. పొందూరు కొండిచేడు గ్రామాల మధ్యలో ఉన్న ఎన్నికల నేర్పే బ్రిడ్జి నిర్మించాలని అలాగే పొందూరు నిడమూరు గ్రామాల మధ్యలో ఉన్న మంగలి వాగు పై బుజ్జి నిర్మించాలని అధికారులను కోరారు. టంగుటూరు పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో రోడ్లు మీద నీళ్లు నిలవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతం మీద రాజకీయ నాయకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేసారని సిపిఎం నాయకులు రాము ఆధ్వర్యంలోని సిపిఎం బృందం అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. టంగుటూరు అరుంధతి నగర్‌లో తూర్పు కాలనీ వద్ద 20 కుటుంబాల మధ్య





ఉండే ఇళ్లల్లోకి నీరు చేరినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుమల రావు ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ నగర్‌లో కొన్నిచోట్ల వర్షపు నీరు వచ్చి కాలనీవాసులు ఇబ్బంది పడినట్లు కాలనీవాసులు తెలిపారు. మండలంలోని అనంతవరం ఎస్టీ కాలనీకి వరద నీరు భారీగా చేరుకోవటంతో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన యానాదుల ఇల్లు నీటిలో పూర్తిగా మునిగిపోయినవి. మండల ప్రత్యేక అధికారి, డిపిఓ, యం, వెంకటేశ్వరరావు, మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేన కుమారి, ఎంఈఓ-2 మహతి బాలాజీ ఎస్టి కాలనీ సందర్శించి వారికి అవసరమైన సదుపాయాల గురించి వారితో చర్చించారు. ప్రస్తుతం ఎస్టీ కాలనీ వాసులు అనంతవరం సచివాలయంలో తల దాచుకుంటున్నారు. వర్షాల వల్ల మండలంలో అక్కడక్కడ భారీ చెట్లు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. మండలంలోని జయవరం, పొందూరు ఆలకూరపాడు గ్రామాలలో ఎస్టీలకు ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి ఆహారాన్ని అందజేస్తుంది. ఆలకూరపాడు ఎస్టీలకు మండల సాహసిల్దారు దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలోని మిగతా గ్రామాల్లో రోడ్లమీద నీరు భారీగాచేరటముతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మండలంలో భారీ వర్షాల వలన పొలాలలో నీరు చేరి కొన్ని పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. మండలంలో తుఫాను ప్రభావవలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకపోవడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## మండలంలో తుపాను ప్రభావం నామమాత్రం

### అధికారులు నాయకుల కృషికి అభినందనలు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్:మంగళవారం మొంథా తుఫాన్ తీవ్రప్రభావం చూపుతున్నట్లు వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనలతో మంగళవారం అధికారులు నాయకులు నిరంతరం పర్యవేక్షించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్‌పురం, పలుగ్రామాల్లో ముందస్తుగా పునరావాస కేంద్రాలు పలుకాలనీలకు చెందిన ప్రజలను అప్రమత్తం చేసి చెరువులు వాగులు కల్వర్టుల వద్ద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన వారికి ఆహారపదార్థాలు అందించారని అదేవిధంగా మండలంలో పలు గ్రామాలలో తుఫాన్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి మండలంలో ఎటువంటి నష్టాలు జరగకుండా చర్యలు తీసుకున్న అధికారుల కృషి నాయకుల చేయూతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరెడ్డి, సిఐ భీమానాయక్, తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, ఎంపిడిఓ ప్రతాప్ రెడ్డి,యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, పిఎసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, బోయిన మాలకొండయ్య, షరీఫ్, పలువురు ప్రభుత్వ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు 'నెప్పల దంపతుల' చేయూత

### నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన నెప్పల సుబ్బరాయుడు, శారద



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు చేయూతగా మండలంలోని మద్దిరాలపాడు గ్రామ నివాసి, ఎన్.ఆర్.ఐ. నెప్పల సుబ్బరాయుడు, శారదల ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టి పేదలకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు, చిన్నపిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నెప్పల సుబ్బరాయుడు సోదరులు నెప్పల ప్రభుదాసు, నెప్పల నాగేశ్వరరావు, ముప్పవరపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## మండల టిడిపి బిసిసెల్ కమిటీ నియామకం

### అభినందించిన బొబ్బూరి రమేష్, నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి బిసిసెల్ కమిటీ కార్యవర్గాన్ని బుధవారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ ప్రకటించి నియమించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి బిసిసెల్ కమిటీ అధ్యక్షుడుగా బండారు చినలక్ష్మయ్య, ఉపాధ్యక్షులు అన్నెబొయిన పెదతిరపతయ్య, చందలూరి బాలకాశయ్య, ప్రధానకార్యదర్శి దొర తిరపతయ్య(మైలుచర్ల) కార్యనిర్వాహక కార్యదర్శులు ఇండ్లలక్ష్మయ్య, బత్తుల మోహనరావు, ఎనమల వెంకటనాగరాజు, కార్యదర్శులు గువ్వల వెంకటేశ్వర్లు, ఆవులనారు జనార్దన్, కుర్రా మల్లికార్జునలను నియమిస్తూ ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మండల టిడిపి బిసి సెల్ కార్యవర్గాన్ని అభినందిస్తూ వెనుకబడిన వర్గాలకు టిడిపి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు బిసివర్గాలతో టిడిపి అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని తెలిపి సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, యన్.సి.మాలకొండయ్య, మండల తెలుగుయువత అధ్యక్షుడు కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్) సింగిల్ విండోచైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, ఏ.రామకృష్ణంరాజు, బత్తుల వెంకటాద్రి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పోకలమాల్యాద్రి, కె.వెంకటకొండయ్య, తోట చిన్నా, ఎఎంసి డైరెక్టర్ బి.వి.రమణ,కోటగిరి శ్రీనివాసులు, తోట శ్రీరాములు, మహబూబ్ బాషా, ఇండ్ల శ్రీను, సూర్యప్రకాష్, పలువురు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## తుపాను ధాటికి కూలిన బెలూన్ థియేటర్

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక రోడ్డులో ఉన్న బెలూన్ థియేటర్ రాత్రి మొంథా తుఫాన్ దాటికి ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం లేదు. థియేటర్లో ఉన్న స్క్రీన్, ఏసీలు, ఫ్రేములు అన్ని కూడా విరిగిపోయాయి. సుమారు నష్టం ఐదు లక్షల వరకు ఉంటుందని థియేటర్ యాజమాన్యం తెలిపారు.





# తుపాను ప్రభావంతో నిలిచిన రాకపోకలు

**పొంగి పారుతున్న వాగులు - నిలిచిపోయిన రాకపోకలు**
**మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి కరెంట్ కట్**

పంగులూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను కారణంగా మంగళవారం మధ్యాహ్నం నుండి మండల కేంద్రమైన పంగులూరుకు పూర్తిగా రాకపోకలు స్తంభించిపోయాయి. భారీ వర్షం కారణంగా పంగులూరు కు చుట్టూ ఉన్న వాగులు పొంగి ప్రవహించటంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. భారీగా వీస్తున్న గాలులకు కొన్నిచోట్ల చెట్లు పడిపోవటం, కరెంటు స్తంభాలు పడిపోవటంతో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి కరెంటు పూర్తిగా ఆగిపోయింది. దీంతో మండల ప్రజలు సతమతమవుతున్నారు. తుఫాను కారణంగా గత నాలుగు రోజుల నుండి వర్షాలు కురవడం వలన మండల కేంద్రమైన పంగులూరు వచ్చే రోడ్లలో వాగులు భారీగా పొంగి పారుతున్నాయి. ముప్పవరం నుండి పంగులూరు వచ్చే ప్రధాన రోడ్డు లో ఇసుక వాగు, దాని పైన ఉన్న పెద్దవాగు రెండు విపరీతమైన వర్షపు నీరు రావడంతో పొంగిపొర్లుతున్నాయి. దీనికి తోడు నాగార్జునసాగర్ కాలువల నీరు కూడా వచ్చి చేరడంతో భారీగా నీరు వచ్చింది. దీనివలన అద్దంకి ,ఇంకొల్లు బస్సులతో పాటు కనీసం ద్విచక్ర వాహనాలు కూడా తిరగటానికి వీలు లేకుండా పోయింది. అంతేకాకుండా పంగులూరు -జనకవరం మధ్యలో ఉన్న వాగు మూడు వాగులు కలవడంతో విపరీతమైన ఫ్లోటింగ్ వచ్చింది. దీనివలన అక్కడ ఉన్న చెప్తా పైగా నాలుగు అడుగులలో ఎత్తులో నీరు ప్రవహిస్తుంది. రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీనివలన పంగులూరు ఎస్సీ కాలనీ వరకు నీరు తన్ని పట్టి ప్రవహిస్తుంది. ఈ వాగు ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన పంగులూరు-తూర్పు తక్కెలపాడు రాకపోకలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. తూర్పు కొప్పెరపాడు గ్రామానికి ఉత్తరంగా ఉన్న వాగు భారీగా ప్రవహించడంతో నీరు చట్టా పై నుండి ప్రవహిస్తుంది. దీనివలన పంగులూరు- తూర్పు కొప్పెరపాడు రాకపోకలు నిలిచిపోయాయి. చందలూరుకు ఉత్తరం వైపునున్న వాగు కూడా భారీగా ప్రవహించటంతో రాకపోకలు ఆగిపోయాయి. దీనివలన ఒంగోలు - పంగులూరు తిరిగే ఆర్టీసీ బస్సులు కూడా మంగళవారం నుంచి పూర్తిగా నిలిచిపోయాయి. ఇంకొల్లు నుండి పంగులూరు వచ్చే రోడ్ లో ఆరికట్ల వారి పాలెం దాటిన తర్వాత ఉన్న వాగు గత రెండు రోజుల నుండి విపరీతంగా ప్రవహిస్తుంది. ఈ వాగు ప్రవహించడమే కాకుండా పక్కనున్న చేలపై కూడా పడింది. అందువలన ఈ రోడ్లో రాకపోకలు నిలిచిపోయాయి. కళ్ళం వారి పాలెం- చిన్న మల్లవరం గ్రామాల మధ్య ఉన్న వాగు కూడా విపరీతంగా ప్రవహిస్తూ ఉండటంతో ద్విచక్ర వాహనాలు కూడా రావడం లేదు. దీనివలన బూధవాడ నుండి కూడా రాకపోకలు ఆగిపోయాయి. ఈ వైపు నుండి మండల కేంద్రానికి వచ్చే మార్గాలు పూర్తిగా ఆగిపోవడంతో మండల కేంద్రానికి రావాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విధంగా పంగులూరుకు చుట్టూ ఉన్న వాగులు విపరీతంగా ప్రవహించడంతో మండల ప్రజలతో పంగులూరుకు సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. కరెంటు లేక, రాకపోగా పోకలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.



## నల్లవాగు వద్ద రోడ్డుపై నిలిచిన నీటిని పరిశీలించిన జెసి గోపాలకృష్ణ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఒంగోలు నుండి కొత్తపట్నం రావడానికి మార్గమధ్యంలో టిట్కో ఇళ్ల వద్ద రోడ్డుపై నిలిచిపోయిన నీటిని జెసిబి ద్వారా పరిశీలిస్తూ జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అల్లూరుకు చేరుకున్నారురపంట పొలాల్లో నీరు ఎక్కువై తారు రోడ్డు పైకి ఉధృతంగా ప్రవహిస్తుండగా అలాగే చింతల దాటిన తర్వాత టిక్కో ఇళ్ల వద్ద, నక్కల రాణమ్మ కాలనీ నుండి సుమారు కొప్పోలు కొరకు రోడ్డుపై ఉధృతంగా నీరు ప్రవస్తున్న కారణంగా కొత్తపట్నం మండల స్పెషల్ ఆఫీసర్ టీ నారాయణ, తాసిల్దార్ కే.శాంతి రాకపోకలను ఆపినట్లు తెలియజేశారు. అలాగే జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ట్రాక్టర్ సహాయం తోటి పరిస్థితిని పరిశీలించారు. అలాగే మండలంలో మోటు మాల నుండి ఒంగోలు పోవు మార్గమధ్యంలో రోడ్డుకు గండి పడటంతో రాకపోకలు నిలిచిపోయి, ఆర్ అండ్ బి అధికారులు దీనిపై సత్వరమే పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. కొత్తపట్నం పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న ఎస్సీల మాగాని పొలాలు పూర్తిగా మొత్తం నీటమునిగాయి.

## కొత్తపట్నం-ఒంగోలు రాకపోకలు నిలిపివేత

- తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టం లేదు
- ఆరు పునరావాస కేంద్రాలలో 300 మందిని చేర్చారు
- స్పెషల్ ఆఫీసర్ పనితీరు పట్ల ప్రజల ప్రశంసల జల్లు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మొంథా తుఫాన్ ప్రభావం వల్ల మండలంలో కురిసిన భారీ వర్షాలకు వల్లూరు చెరువు నిండి గండి పడటంతో ఆ నీరు వరద రూపంలో కొప్పోలు చింతల మధ్య రోడ్డుపై నిల్వ ఉండడం రాకపోకలకు అంతరాయం కలిగించడంతో ముందస్తుగా కొత్తపట్నం ఒంగోలు మధ్య రాకపోకలను నిలిపివేయడం జరిగిందని మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ పిడి టి.నారాయణ తెలిపారు. బుధవారం పిఆర్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గండి పడిన చోట నీరు పారుదల కాకుండా ఆపడం, రోడ్డుపై వచ్చిన నీరు పోవడానికి మార్గాలను ఏర్పాటు చేశారు. ఈతముక్కల ఆలకూరపాడు బీరంగూట మొటిమల సంకువాని గుంట వద్ద మూడు కల్వర్టుల వద్ద నీరు ఉధృతంగా ప్రవహించడంతో పోలీసు బందోబస్తు పెట్టి రాకపోకలు నిలిపి వేశారు. అల్లూరు చేజర్ల మధ్యలో ఉన్న పోతురాజు కాలవ బ్రిడ్జి వద్ద దాదాపు 60 అడుగుల మేర జెసిబి లతో రోడ్డును తొలగించారు. దీంతో అల్లూరు వద్ద ఆగిన నీరు వెళ్లిపోవడానికి మార్గం సుగమయింది. రోడ్లపై నీరు చేరడానికి ప్రధానంగా వల్లూరు చెరువుకు గండిపడటమేనని అధికారులు తేల్చారు. ఒంగోలుకు కొత్త పట్నం నుండి ప్రజలు పోనివ్వకుండా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా రాకపోకలను నిలిపివేయడం జరిగింది. మండలంలో గుండమాల పాదర్తి కే పల్లె పాలెం లోని ప్రేమానందం ఆశ్రమం సచివాలయం ఆర్ఎస్కే ల వద్ద కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 20090 మంది వరద బాధితులను వారికి రెండు రోజులపాటు భోజన వసతి కల్పించారు. అల్లూరు చెరువు ఆయకట్లో 740 ఎకరాల మాగాని, మోటుమాల లో40 ఎకరాల భూమి నీటి తో నిండి పోయింది. మండలంలోని పల్లెపాలెంలో కేవలం 6 ఎకరాల 25 సెంట్లు మాత్రమే వేరుశనగ పంటకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు తేల్చారు. ఉద్యానశాఖకు సంబంధించి 51 హెక్టార్లలో చామ వంగ గన్నిగడ్డ వంటి పంటలు దెబ్బతిన్నాయి. సంకువాని గుంట వద్ద ఒకటి పాయింట్ రెండు కిలోమీటర్ల మీద రోడ్డుపై నీరు చేయడంతో నీటి ఉధృతి ఎక్కువగా ఉండడం వల్ల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ పిడి టి నారాయణ అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సమన్వయంతో తుఫాన్ ప్రభావం ఎలాంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం లో సఫలీకృతులయ్యారని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం పి ఆర్ ఎస్ సి అశోక్ డి రమణయ్య ఏ ఈ కిషోర్ రెడ్డిలతో సమావేశమై నీరు పారుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండో పట్టణ సీఐ మేడ శ్రీనివాసరావు కొత్తపట్నం ఎస్ఐ వి సుధాకర్ ఈతముక్కల అల్లూరు వద్ద ప్రజలను ఒంగోలు పాడవకుండా రాకపోకలు నిలిపి రెండో పట్టణ సీఐ మేడ శ్రీనివాసరావు కొత్తపట్నం ఎస్ఐ వి సుధాకర్ ఈతముక్కల అల్లూరు వద్ద ప్రజలను ఒంగోలు పోనివ్వకుండా రాకపోకలు నిలిపివేశారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ కే శాంతి ఎంపీడీవో శ్రీకృష్ణ డిప్యూటీ ఎంపీడీవో మూర్తి వెలుగు ఏపిఎం అరుణకుమారి తదితరులు స్పెషలాఫీసులు వెంట ఉన్నారు.

## అదానీ సంస్థలకు ఎల్ఐసి నిధుల మళ్లింపు మోడీ సర్కార్ కుట్ర

**దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు డిమాండ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆదాని సంస్థల్లో ఎల్ఐసి పెట్టుబడులు పెట్టిన 34 వేల కోట్ల రూపాయల్ని వెనక్కు తెప్పించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాగేంద్రరావు మాట్లాడుతూ, అప్పుల్లో ఉన్న ఆప్త మిత్రుడు అదానీ కంపెనీలను ఆర్థికంగా కాపాడేందుకు సామాన్యుల సొమ్మును రిస్క్‌లో పెట్టడానికి మోదీ ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న అదానీ కంపెనీలకు రుణాలు ఇచ్చేందుకు విదేశీ బ్యాంకులు ముందుకు రాకపోవడంతో, కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీని బలి చేస్తుందన్నారు. అదానీ గ్రూప్‌లో పెట్టుబడులకు ముప్పుందని తెలిసినప్పటికీ, 34,251 కోట్ల రూపాయల్ని ఎల్ఐసి పెట్టుబడి పెట్టిందన్నారు. విదేశీ బ్యాంకులు అదానీకి రుణాలు ఇవ్వకపోవడంతో, కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ ద్వారా ఒత్తిడి తెచ్చి ఎల్ఐసి తో పెట్టుబడి పెట్టించిందని అమెరికన్ పత్రిక 'ది వాషింగ్టన్ పోస్ట్' తెలిపిందన్నారు. మోడీ ప్రభుత్వం వెంటనే ఎల్ఐసి పెట్టుబడును ఉపసంహరించాలని, 34 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను వెనక్కి తెప్పించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

## ఎస్సీ కాలనీలను సందర్శించిన ఎంపిడివో, తహసీల్దారులు





కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావానికి ఎడతెరిపీ లేకుండా రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ముంపుకు గురైనకొనకనమిట్ల, నాయుడు పేట, ఎదురాళ్ళపాడు ఎస్సీ కాలనీలను తహసిల్దార్ ఏ సురేష్, ఎంపీడీవో డి ఈశ్వరమ్మలు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో కలిసి బుధవారం సందర్శించారు. కాలనీల నుంచి వర్షం నీరు బయటకు పోయే ఏర్పాట్లను చేశారు. నీట మునిగిన గృహాలను పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఉండాలని, అక్కడే భోజన ఏర్పాట్లు చేయిస్తామని చెప్పారు. ఎదురాళ్ల పాడు ఎస్సీ కాలనీలో వర్షపు నీటిని జెసిబి ద్వారా కాలువలు తీసి బయటకు పంపే ఏర్పాట్లు అధికారులు చేశారు. కొనకనమిట్ల, నాయుడుపేట, నాగరాజు కుంట గ్రామాలలో బాధిత కుటుంబాలకు పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశారు. భోజన సౌకర్యాలు కల్పించారు. నాయుడుపేటలో సర్పంచ్ పెరికే సుఖదేవ్, నాయకులు పరిటాల సుబ్బయ్య లు పునరావాస కేంద్రాల లో సౌకర్యాలు ఏర్పాటులో ప్రత్యేకంగా కృషి చేశారు.

## ఉద్యానపంటల రైతులు జాగ్రత్తలు పాటించాలి: ఉద్యాన అధికారిణి కుసుమ



సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: అధికవర్షాల వలన ఉద్యాన పంటల రైతులు పంటలు దెబ్బతినకుండా తగుజాగ్రత్తలు పాటించాలని మండల ఉద్యాన అధికారిణి కుసుమ అన్నారు.బుధవారం మండలంలోని పెదగోగులపల్లె గ్రామంలో వర్షప్రభావానికి గురైనటువంటి మిరప,కూరగాయలు సాగుతోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మిరప పంటలో నీరుఉరకెత్తకుండా తీసుకోవసిన చర్యలు అదేవిధంగా మిరప పంట దెబ్బతినకుండా తగిన ఎరువులు వేసి మందులు పిచికారీ చేయాలని కూరగాయల సాగులో తెగుళ్లు నివారించడానికి ముందు జాగ్రత్తగా మందులు పిచికారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు ఉద్యాన అధికారిణి కుసుమ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# తుపాను బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావం వల్ల ఉపాధి కోల్పోయిన ప్రతి కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ కోరారు.బుధవారం పట్టణంలో 20వ వార్డు ఐబీపీ పెట్రోల్ బంక్ వెనక కాలనీ, పీఎంఏవై ఎన్టీఆర్ నగర్(పాత జగన్ కాలన),8 వార్డు రాజేష్ హాల్ వెనుక, నేతాజీ కాలనీ పలు ప్రాంతంలో తుఫాన్ వల్ల వర్షం నీటిలో పూర్తిగా మునిగిన గృహాలను, పునరావస కేంద్రాలను సిపిఎం పార్టీ ప్రతినిధులు పరిశీలించారు ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ అందరికీ నష్టపరిహారం 25కేజీలు బియ్యం,నిత్యవసర సరుకులు,5000రూ డబ్బులు ఇవ్వాలి, అంటు వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. పునరావసకేంద్రాల్లో ఉన్నటువంటి అందరి పేర్లు నమోదునమోదు చేసి, పునరావస కేంద్రాలో ఉన్న వాళ్ళే కాకుండా వర్షం నీటి మధ్యలో బయటికి రావడానికి వీలు లేకుండా నివాసం ఉన్నా గృహాలను కూడా అధికారులు పరిశీలించాలన్నారు. పునరావసకేంద్రానికి వచ్చిన వారికి పేర్లు మాత్రమే నమోదు చేస్తాం అనటం సమంజసం కాదని,రేపల్లె పట్టణంలో పలు ప్రాంతాల్లో నీట మునిగిన అన్ని అన్ని కుటుంబాలను ఆదుకో వాలని అన్నారు. తుఫాన్ ని సమర్థవంతంగా రేపల్లె పట్టణంలో ఎదుర్కోవడానికి,తక్షణం చెట్లు తొలగింపు లాంటి చర్యలుకి నిరంతరం చొరవ చేసినా మున్సిపల్,రెవిన్యూ అధికారులు, పోలీసులు స్థానిక రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కార్యాలయ ప్రజా ప్రతినిధులుకి సిపిఎం పార్టీగా ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందించడం కోసం ప్రజాప్రతి నిధులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం నేతలు జి.దానియేలు,డి.అగస్టీన్, కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రాధాన్యత

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన వర్షాలకు రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు మురుగునీరు గుంతలు లేకుండా ప్రత్యేకంగా పారిశుద్ధ్య నిర్వాహణ చేపట్టినట్లు జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ నందు సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల శుభ్రంచేసి ప్రొక్లైయినరుతో పిచ్చిమొక్కలు తొలగించి మురుగునీరు బురద నిల్వలు లేకుండా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అంటువ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా పారిశుద్ధ్య నిర్వాహణ చేపట్టినట్లు పంచాయతీని స్వచ్ఛపంచాయతీగా అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకలశ్రీనివాసులు యాదవ్, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, బి.తిరుపతిరెడ్డి, వై.ప్రవీణ్ కుమార్, యన్.వెంకటేశ్వర్లు, ఇండ్ల బాలయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కంభం చెరువు అలుగు పారింది



కంభం, మేజర్‌న్యూస్: కంభం పట్టణానికి గర్వకారణమైన ప్రసిద్ధ కంభం చెరువు మళ్లీ అలుగు పారింది. ఆసియా ఖండంలోనే రెండవ స్థానంలో నిలిచిన ఈ చెరువు 2017 తర్వాత ఇప్పుడు 2025లో మరలా నిండిపోవడంతో ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాల ప్రభావంతో చెరువు పూర్తిగా నిండిపోగా, అలుగు పారడం ప్రారంభమైంది. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు కంభం పట్టణం పరిసర ప్రాంతాల ప్రజలు తండోపతండాలుగా చెరువు వద్దకు తరలివస్తున్నారు. పర్యాటక ఆకర్షణగా మారిన ఈ చెరువు వద్ద ఎస్సై నరసింహారావు, సిఐ మల్లికార్జున, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.రమేష్ రెడ్డిల ఆదేశాలతో పోలీసులు, పంచాయతీ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. చెరువు అందాలను కళ్లారా వీక్షిస్తూ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మొంథా తుపానుకు నెలకొరిగిన వృక్షం



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ఫైర్ స్టేషన్‌లోని పురాతన వృక్షం మొంథా తుఫాన్ ప్రభావానికి మంగళవారం రాత్రి వేర్లతో సహా నెలకొరిగింది. ఈ చెట్టు కాస్త అక్కడి ఇంటి పైన పడి, విద్యుత్ వైర్లు తెగిపడడంతో పూసలబజార్ పూర్తిగా అంధకారంలో మునిగిపోయింది. చెట్టు నెలకొరిగిన సమయంలో ప్రజలు ఎవరూ లేకపోవడం, రాత్రి సమయం కావడంతో పెను ప్రమాదం తప్పింది. స్పందించిన ఫైర్ సిబ్బంది బుధవారం ఉదయం విద్యుత్ శాఖ వారికి సమాచారం అందించారు. అనంతరం చెట్టును తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

## రోడ్డుపై వృక్షాలు తొలగింపు



కర్లపాలెం, మేజర్ న్యూస్.మంతా తుపాను ఈదురు గాలులు, వర్షాలకు సత్యవతిపేట–సమ్మె టవారిపాలెం రహదారి పక్కన ఉన్న చెట్లు రహదారిపై పడ్డాయి. విషయం తెలు సుకొన్న అధికారులు రూరల్ సీఐ శ్రీహరి, ఎస్. ఐరవీంద్ర, తహసిల్దార్ షాకిర్ పాషా, ఎంపీడీవో శ్రీనివాసరావు లు గ్రామస్తులు, సిబ్బంది తో కలసి తొలగించి ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చేశారు.

## తుపాను సమయంలో అధికారుల కృషి ప్రశంసనీయం



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలో మొంథా తుఫాన్ ప్రభావం సమయంలో అధికారుల కృషి చిరస్మరణీయంగా నిలిచిందని స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి,మండల ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్ రవితేజ ప్రసంశించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంలో తహసీల్దార్ ఆర్. వాసుదేవరావు సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలతో పేరు పేరునా మాట్లాడే తహసీల్దార్ వాసుదేవరావు పదవి కంటే మానవతకు పెద్దపీట వేస్తున్నారు. ఆయన పని తీరు ప్రజలతో మమకారం చూస్తే గర్వంగా ఉంది. వాసుదేవరావు సేవలకు శభాష్ అని స్పెషల్ ఆఫీసర్ రవితేజ వ్యాఖ్యానించారు. మొంథా తుఫాన్ ప్రభావంలో మండల వ్యాప్తంగా అధికారులు సమన్వయంతో కృషి చేయడంతో ఎటువంటి పెద్ద విపత్తు జరగలేదన్నారు. కంబాలదిన్నె, రేణిమడుగు,రజాసాహెబ్ పేట గ్రామాల్లో రవాణాకు ఇబ్బందులు లేకుండా 24 గంటల పహారా విధించి ప్రతి రెండు గంటలకు కమాండ్ కంట్రోల్ ద్వారా పరిస్థితిని పరిశీలించినట్లు వివరించారు. తుఫాన్ ప్రభావంతో ఇబ్బంది పడుతున్న 441 మంది పేద కుటుంబాలను ఆశ్రయం కల్పించి వారికి భోజన వసతులు కూడా అందజేశామని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో పంచాయతీ స్థాయిలో శానిటేషన్ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.పామూరు మండల అధికారులు సంక్షోభాన్ని సుస్థిరంగా ఎదుర్కొన్నారు. వాసుదేవరావు వంటి అంకితభావం కలిగిన అధికారులు వ్యవస్థకు వన్నె తెస్తారు అని స్పెషల్ ఆఫీసర్ రవితేజ ప్రసంశించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## తుపాను బాధితుల కోసం ఏర్పాట్లు సంతృప్తికరం: తాండ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: తుఫాన్ పునరావాస కేంద్రాలలో బాధితుల కోసం ఏర్పాట్లు సంతృప్తి దాయకం అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు బుధవారం పేర్కొన్నారు. మండలం పరిధిలోని కొండుబోట్లపాలెం దగ్గర ఉధృతంగా ప్రవహిస్తున్న నాగరాజుకాలువ కట్ట మీద నివాసం ఉంటున్న మాజీ సైనికుడు మేకా ఏడుకొండల రావు కు స్వల్ప ఆస్తి నష్టం జరగటంతో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర బాపట్ల అసోసియేషన్ సభ్యులతో కలిసి వెళ్లి బాధిత మాజీ సైనికుడు మేకా ఏడుకొండల రావును,కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న వరద బాధితులతో తాండ్ర మమేకమై వారికి అందుతున్న సౌకర్యాలు మరియు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వాకబు చేశారు. పునరావాస కేంద్రాల లో అందిస్తున్న భోజన సదుపాయాలను, మంచినీటి సరఫరాను, వైద్య సదుపాయాలను ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర పరిశీలించారు. తుఫాన్ కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరూ పునరావాస కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న అద్భుతమైన సౌకర్యాలను వినియోగించుకోవాలి అని తెలియ జేశారు. వారితోపాటు ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు (డిఆర్డిఏ) సెక్రెటరీ పీటా సారథి, సీనియర్ మాజీ సైనికులు బోలగాని శ్రీనివాసరావు, రుక్మదరరావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శాస్త్రవేతల సూచనలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: మొంథా తుఫాను ప్రభావంతో కురి సిన వర్షపు నీటిని అంతర్గత కాల్వల ద్వారా వెంటనే భయటకు తీసివే యాలని బాపట్ల వ్యవసాయ పరిసో ధన స్థాన0 ప్రధాన శాస్త్రవేత డాక్టర్ బి.కృష్ణవేణి సూచించారు. ఈ సందర్భంగా బుధవారం నిజాం పట్నం మండలంలోని పర్యటించి పొలాలను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. కీటక ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కామాక్షి మాట్లాడుతూ ఆకు మడత పురుగు నివారణకు ఎకరానికి 4 వందల గ్రాములపాల్గొన్నారలీటర్లు నీటిలో పిచికారి చేసుకోవాలి అన్నారు. రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకురాలు ఏ. లక్ష్మీ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ విస్తరణలో పిచికారి అందుబాటులలో రావాలంటే డ్రోన్లు ఉపయోగించుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు మాట్లాడుతూ మండలంలో 450 హెక్టార్లలో వరి పైరు నీట మునిగినట్లు చెప్పారు. పరిశీలిఒచి ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు ఆయన చెప్పారు. వారి వెంట వీ ఎ ఎ లు గంగాధర్, నాగమణి, రైతులు పాల్గొన్నారు.



## పునరావాస కేంద్రాలలో సౌకర్యాలన్నీ కల్పించాం

కర్లపాలెం, మేజర్ న్యూస్.కూటమి ప్రభుత్వం పిలుపు, శాసనసభ్యుల ఆదేశాలతో పునరావాస కేంద్రాలలో వసతి, భోజన,కరెంట్ ,దాతల సహకారంతో పండ్లు,దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలోని పునరావాస కేంద్రంలో ఉన్న 150 మందికి రెండు రోజుల పాటు వారికి, టిపెన్,భోజనం అందించారు.బుధవారం సాయంత్రం వర్షాలు ,ఈదురుగాలులు తగ్గడంతో ఎవ్వరి గృహాలకు వారు వెళ్లినట్లు శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంను పర్యవేక్షణ చేస్తున్న గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, మునిపల్లే చిన్న,ఏ పి ఓ శ్రీనివాసరావు,పంచాయతీ సిబ్బంది, ఆశా,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవతా సేవా సంస్థ దుప్పట్లు పంపిణీ




కర్లపాలెం, మేజర్ న్యూస్ .తుఫాను పునరావస కేంద్రాల్లో ఉంటున్న వృద్ధులకి కర్లపాలెం మానవతా శాఖ వారు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ దుప్పట్ల పంపిణీ తూనుకుంట్ల జగదీష్ కుమార్, ఆలపాటి వెంకటరమణ, పెనుమత్స నాగ వర్మ రాజు, తూనుకుంట్ల లలిత బాబు. వారి సహకారంతో వీటిని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్రా వారి పాలెం, ఉర్లమ్మకాలనీ, పరిసరప్రాంతాల్లో ఉన్న 70 మంది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మానవతా శాఖ అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, కోశాధికారి లలిత బాబు, కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇన కొల్లు పోలీసురావు, మానవతా శాఖ డైరెక్టర్ ఆట్ల బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# అధికారులు, ప్రజాప్రతినిధుల నిరంతర పర్యవేక్షణ

రేపల్లె, మేజర్‌న్యూస్: మొంతా తుపాన్ ప్రమాదం పొంచి ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటి నుంచి రేపల్లె డివిజన్ పరిధిలో అన్ని మండలాలలోని ప్రజా ప్రతినిధులను అధికారులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, ఆర్డిఓ రామలక్ష్మి, డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి ప్రమాదం జరగకుండా ప్రజలను సురక్షితంగా కాపాడారు తుఫాను ప్రభావం అధికంగా ఉండడంతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నిరంతరం అధికారులతో చరవాని ద్వారా సమాచారం తెలుసుకుని సూచనలు సలహాలు అందజేశారు. ఆర్డిఓ తుఫాను ప్రత్యేక అధికారులు కలెక్టర్ సూచనలతో తుఫాను ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు గురికాకుండా కాపాడడంలో అధికారులు ప్రజాప్రతినిధులు విజయం సాధించారు. తుఫాను నేపథ్యంలో పట్టణాలలో గ్రామాలలో సచివాలయ సిబ్బంది రెవెన్యూ పంచాయతీ రాజ్ వైద్యశాఖ విద్యుత్ శాఖ పశు సంవర్ధక శాఖ ప్రజాప్రతినిధుల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిరంతరం పర్యవేక్షించారు అధిక వర్షపాతం నమోదవుతుందని సమాచారంతో మురుగుపారుదల సులభతరం చేసేందుకు ములుగు కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కలను దగ్గరుండి జెసిబి ల ద్వారా తొలగించారు అదేవిధంగా ముంపుకు గురవుతున్న కాలనీలలోని ప్రజలను పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షిస్తూ తుఫాను బాధితులకు జనరేటర్ ద్వారా కాంతులను వెలిగించి మంచినీరు ఆహారం వైద్యం నిరంతరం అందించే విధంగా ఏర్పాటు చేశారు వృద్ధులను గర్భిణీ స్త్రీలను బాలింతలను వికలాంగులను ప్రత్యేకంగా వైద్య సిబ్బందితో పర్యవేక్షిస్తూ వారు కావలసిన పౌష్టికాహారాన్ని కూడా అందజేశారు రోడ్లపై చెట్లు విరిగిపడిపోవడంతో పోలీస్ సిబ్బంది మున్సిపల్ పట్టణ విద్యుత్ సిబ్బందులు చెట్లను తొలగించి ప్రయాణ మార్గాలను సులభతరం చేశారు. తుఫాను తీరం దాటిన తర్వాత రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాలను పారిశుద్ధ్య కార్మికులు శ్రమించి తొలగించి పట్టణాన్ని యధా స్థానానికి తీసుకువచ్చారు. విద్యుత్ స్తంభాలు వరగడం ట్రాన్స్ఫారంలో పడిపోవడంతో వాటిని విద్యుత్ సిబ్బంది శ్రమించి వాటి పూర్వ స్థితిని తీసుకువచ్చి విద్యుత్ సరఫరా చేశారు. తాసిల్దార్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయం ఆర్డీవో కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించారు. డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందిని పర్యవేక్షిస్తూ రోడ్లకు అడ్డంగా పడిపోయిన చెట్లను తొలగించి గ్రామాలలో పట్టణంలో మైకు ద్వారా తుఫాను తీవ్రతను తెలుపుతూ ప్రచారం చేపించారు. తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు,ఎం డి ఓ రవికుమార్

తమ సిబ్బందిని పునరావస కేంద్రాల వద్ద ఉంచి తుఫాను బాధితులకు కావలసిన వసతులను ఆహారాన్ని సమయానికి అందిస్తూ వారి సేవలను అందజేశారు. పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అనగాని శివప్రసాద్ చేస్తున్న నిరంతర కృషికి నియోజకవర్గ ప్రజలు అనగాని సోదరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## సేవ సామాజిక స్పృహ కలిగిన యుటిఎఫ్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయుల యూనియన్ యుటిఎఫ్ అని బాపట్ల జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జే వినయ్ కుమార్ అన్నారు. తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రాలలో ఉంటున్న వారికి యుటిఎఫ్ఉపాధ్యాయులు స్పందించి మేము సైతం అని తమ వంతుగా మండల పరిధిలో ఉన్న కర్లపాలెం, ప్యారలి, తుమ్మలపల్లి, పెద్ద పులుగు వారి పాలెం మొదలగు లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారికి అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ ప్రభాకర్, డిప్యూటీ ఎంపీడీవో అయినంపూడి శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసరావు, కోశాధికారి ఎం వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్ష ,కార్యదర్శులు వై వి నారాయణ, బివి శ్రీనివాస్, ఇన కొల్లు పోలీసు రావు, గణపతి రెడ్డి, రాఘవేంద్ర, రాజేష్, శ్రీనివాసరెడ్డి. బి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సునీత, తదితరులు పాల్గొన్నారు.



## నేడు శ్రీ సీతారామ కళ్యాణ వేదిక ప్రారంభోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామంలో శ్రీ రామనామ క్షేత్రం నందు నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ కళ్యాణ వేదిక గురువారం రాత్రి గం 11:11 లకు ప్రారంభించనున్నట్లు శ్రీరామ నామ స్మరణ ఆధ్యాత్మిక సంఘం అధ్యక్షులు కొన్ని పాటి భాస్కరరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31వ తేదీ ఉదయం శ్రీ మహాగణపతి పూజ జరుగుతుందన్నారు. అనంతరం శ్రీమన్నారాయణ మహామంత్ర హెూమము,సుదర్శన హెూమం,శ్రీ సీతారామ విశేష హెూమం,శ్రీ ఆంజనేయ మన్యుసూక్త హెూమం, నవగ్రహ హెూమం,రుద్రహెూమం, అష్టదిక్పాలక సహిత వాస్తు హెూమములు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు మధ్యాహ్నం గం 12 లకు శ్రీ సీతారామ అన్న ప్రసాద సంతర్పణ నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని భాస్కరరావు కోరారు.



## గ్రామాలలో పర్యటించిన ఎంపిడివో

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి బుధవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు.తుఫానుకు ఎఏ గ్రామాలలో ఎ0త వరకు నష్టం జరిగింది పరిశీలించారు వర్షాల ప్రభావంతో గ్రామాలలో అంటు రోగాలు ప్రభలకుండా గ్రామాలన్నీ బ్లీ చింగ్ చల్లి పారిశుద్యం పనులు మొదలు పెట్టాలని కార్యదర్శి లకు ఆదేశాలు జారి చేశారు అ0తర్గత రోడ్లలో చెట్లు విరిగి రహదారులపై పడట0తో వాటని తొలగించే పనిలో నిమగ్నం అయ్యారు. అంతకుముందు ఉదయాన్నే మండలం లోని ఉన్న పునరావాస కేంద్రాలలో నివాసం ఉన్న కుటుం బాలని పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓగిబోయిన వెంకట్ యాదవ్ తో కలిసి వారికి భోజనం పంపిణీ చేశారు.




## రోడ్లకు అడ్డంగా చెట్లను తొలగించిన ఎస్ఐ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావంతో నిజాం పట్నం,రేపల్లే ప్రధాన రహదారిలో 20 పెద్ద పెద్ద వృక్షాలు రోడ్లపై అడంగా విరిగిపడిపోగా బుదవారం సహా య చర్య లో బాగంగా నిజాంట్నం ఎ సై కందుల తిరుపతి రావు వారి సిబ్బంది ఎస్ డి ఆర్ఎఫ్ టీం తో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మరియు వాహన దారులకు ప్రమాదాలు జరగకుండా మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారుజాము వరకు ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో అడ్డంగా పడి ఉన్న చెట్లను తొలగించారు.

## వర్షబాధితులకు భరోసా



పాముూరు, మేజర్‌న్యూస్ : మొంథా తుఫాన్ ప్రభావంతో వర్షాల తాకిడికి ఇబ్బం దులు ఎదుర్కొంటున్న ప్రజలకు భరోసా కల్పిస్తూ మండల పరిధిలోని దుబాగుంట గ్రామంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల,చర్చిలో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. బాధితులకు తాత్కాలిక వసతి కల్పించడంతో పాటు భోజన సదుపాయాలను కూడా సమకూర్చారు.మండల స్పెషల్ ఆఫీసర్ రవితేజ యాదవ్, మండల తహసీల్దార్ ఆర్. వాసుదేవరావు సమన్వయంతో ఈ కార్యక్రమం సజావుగా సాగింది. తుఫాన్ తీవ్రత పెరిగిన సమయంలో ప్రజల భద్రత కోసం అధికారులు అహర్నిశలు కృషి చేశారు. గ్రామ ప్రజలను వ్యక్తిగతంగా పరామర్శించిన వాసుదేవరావు వారి అవసరాలను తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు ఆయనకు అభినందనలు తెలిపారు.కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు దయిండే శంకర్, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసుల రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగ్గేశ్వరరావు, ఉడుముల ప్రభాకర్ రెడ్డి, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుపాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి కాలనీలో ఉపాధి కోల్పోయిన నిరాశ్రుయులైన తుఫాను బాధితుల కుటుంబాలకు బుధవారం కేఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులైన బియ్యం కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెఎస్ఎం ఎడ్యుకేషన్ సొసైటీ మరియు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ తుఫాను సహాయక చర్యల్లో భాగంగా కేఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో సహాయక కార్యక్రమాలు చేపట్టడం జరిగిం దన్నారు. ఈ తుఫాను సమయంలో తుఫాను బాధితులు ఆదుకోవడం స్వచ్ఛంద సంస్థల సేవ లు అభినందనీయం అన్నారు. మొంథా తుఫాన్ సమయంలో ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా సహకరించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను మరియు ఉద్యోగులను అభినంది ంచారు.ఈ కార్యక్రమం లో న్యాయవాది షేక్ సుమైర్, కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జీడీకే ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి పసుపులేటి అరుణోధర్, మదర్ సేవా సమితి సభ్యులు ఎల్.ఐ.సి. నారాయణ, మదర్ సేవాసమితి అధ్యక్షులు ఎస్.ఎన్.రసూల్ పాస్టర్ ప్రసాద్, అంజయ్య మురళి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుండి కురిసిన వర్షాల వలన ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కందుకూరు రోడ్డు, పాముూరు బస్టాండ్, ఒంగోలు బస్టాండ్, పాతూరు, శివాలయం, గార్లపేట రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి మాట్లడుతూ వర్షం వలన మురుగు నీరు రోడ్లపై నీరు రాకుండా గ్యాంగ్ వర్క్ ద్వారా పనులు చేపట్టి కాలువలను శు భ్రం చేయించామన్నారు. పారిశుధ్య, విధ్యుత్, నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు తెలిపారు. తుఫాన్ బాధితుల కోసం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి ఉన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మండలంలో విస్తృతంగా పర్యటించిన డాక్టర్ ఉగ్ర



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి విస్తృతంగా పర్యటించారు. తొలుత పులిగుంట్ల గ్రామంలో తుఫానుకు సజ్జ పైరు కంకులను తడవిసిన పరిశీలించారు. బలవెంగన్నపల్లిలో వాగువిద్రితికి కొట్టుకపోయిన బిర్జిని అధికార్లతో సందర్శించి అధికారులను హుటా హుటిగా ఆ గ్రామానికి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం గన్నవరం బ్రిడ్జి పాలేటి పై నిర్మించిన బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం మండలంలోని ఈ గ్రామాల్లో దెబ్బతిన్న ట్రైర్లు నష్టాన్ని అంచనా వేసి అధికారులకు పంపించాలని ఆయన అన్నారు. నష్టాన్ని అంచనా వేసి అధికారులకు పంపించాలని ఆయన అన్నారు.

## అంధుల పాఠశాలకు రిలయబుల్ ట్రస్ట్ చేయూత




ఒంగోలు,మేజర్‌న్యూస్: నగరంలోని అంధులకు ప్రత్యేక ప్రతిభాపాటవాలు ఉంటాయని వారి పునరావాసానికి తమ వంతు చేయూతనందిస్తామని రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తెలిపారు. ఒంగోలు పట్టణంలో నిర్వహిస్తున్న గుడ్ న్యూస్ అందుల పాఠశాలలోని చిన్నారులకు రూ. ఒక రెండు లక్షల విలువైన నిత్యావసర సరుకులను చిన్నారులకు ఆయన చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. రవి మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని, అవసరం ఉన్నవారికి సహాయం అందించాలని రిలయబుల్ ట్రస్టును ప్రారంభించామని తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, మానసిక దివ్యాంగుల, కుష్టు బాధితుల వేదన తీర్చేందుకు, మహిళల స్వయం ఉపాధికి రిలయబుల్ ట్రస్టు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఒంగోలు పట్టణంలో అందుల పాఠశాలను నిర్వహిస్తున్న మోహన్‌రావుని ఆయన అభినందించారు.

## తుపాను బాధితులకు అన్నదానంతో అండ

### బొల్లా నరసింహరావు ముందుండి సేవా కార్యక్రమం



పామూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో పట్టణంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు అండగా నిలుస్తూ టిడిపి శ్రేణులు మానవతా సేవలో ముందుండారు. మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహరావు నేతృత్వంలో బుధవారం ఉదయం పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానం వద్ద అల్పాహారం పంపిణీ చేశారు. వర్షాల కారణంగా ఇళ్లలో కూర్చునే స్థితిలో లేని తుపాన్ బాధితులకు పార్టీ కార్యకర్తలు అల్పాహారం, తాగునీరు అందజేశారు. బొల్లా నరసింహరావు మాట్లాడుతూ ప్రజల కష్టసమయంలో అండగా నిలవడం మనందరి కర్తవ్యం అన్నారు. తుఫాన్ బారి నుంచి బయటపడేందుకు ప్రభుత్వం చేస్తున్న పనిలో తమ వంతు సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. పేదల ఇళ్లలో తలదాచుకునే సౌకర్యం లేకపోవడంతో టిడిపి శ్రేణులు పంపిణీ చేసిన ఆహారం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, పట్టణ ఉపాధ్యక్షుడు యిర్రికోటిరెడ్డి, కావేరి రసూల్, శ్రీను, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్





సూర్యప్రతినిధిబాపట్ల: బుధవారం పర్చూరు లోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో పర్చూరు వాగు వరద ఉధృతికి పర్చూరు, నాగులపాలెం వరదముంపుకు గురి అయ్యింది. దీనితో రాహదారి పై భారీగా వరద నీరు ప్రవహిస్తున్నడంతో చీరాల – చిలకలూరిపేట హైవే ను పర్చూరు వద్ద సుమారు 10 మీటర్లు వెడల్పు మేర రెండు చోట్ల యుద్ధప్రాతిపదికన కాలువ త్రవ్వించి నీటిని దిగువకు తరలించుటకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ చర్యలు తీసుకు న్నారు. పర్చూరు నుండి ఉప్పుటూరు వెళ్లే మార్గంలో పర్చూరు వాగు ఉధృతికి నీరు రోడ్డుపై ప్రవహిస్తు న్నందున రోడ్డుపై ప్రజల రాకపోకులను నిషేధించా లని, కలెక్టర్ సూచించారు.అనంతరం కారంచేడు తహసిల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సందర్శించి పర్చూరు వాగు ప్రవాహమును మ్యాపు ద్వారా పరిశీలించారు. పర్చూరు వాగు ఉధృతంగా ఉందని పర్చూరు వాగు తీర ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించాలని, పర్చూరు వాగు ప్రవాహ ఉధృతిని పొలాల్లోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కారంచేడు తాహసిల్దార్‌కు, చీరాల డ్రైనేజీ సబ్ డివిజన్-2 ఎడబ్ల్యూఈకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు మండల ప్రత్యేక అధికారి లవన్న, నేషనల్ హై వే డి ఈ శ్రీనివాసరావు,చీరాల డ్రైనేజీ సబ్ డివిజన్ నెంబర్2 డిఈ మల్లికార్జునరావు, పర్చూరు తాసిల్దార్ బ్రహ్మయ్య, కారంచేడు తాసిల్దార్ నాగరాజు, డ్రైనేజీశాఖ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానీకాన్ని నీట ముంచిన మొంథా తుఫాను

### పరిస్థితులు సమీక్షించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్‌బాబు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో ముంద తుఫాను వర్షానికిముని పెన్నులు లేనివిధంగా ఏక దాటిగా కురిసిన భారీ వర్షానికి మండలంలోని చెరువులు కుంటలు నిండాయి. ఈ వర్షానికి తిండి గింజల కోసం వేసు కున్న వరి పైరు నీట మునిగిపోయి రైతులు లబోదిబో. వరి పైరు నీట మునిగిపోయి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మరికొందరు వేసుకున్న మొక్కజొన్న కోత సమయంలో ఈ వర్షం వల్ల పోసినఈ వర్షం వల్ల కోసిన మొక్కజొన్న గింజలు ఆరబోసుకొని కొందరు కోయవలసిన మొక్కజొన్న మరి కొంత మంది ఎవరికి చెప్పుకోలేని దుస్థితిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లాలన్న గ్రామంలో నుంచి పొలాలకు వెళ్లాలన్న వాగులన్నీ రోడ్లన్నీ జల మయమై ఎక్కడికి ఎవరూ పోలేని పరిస్థితి ఏర్పడింది ఈ పరిస్థితిలో సమాచారం తెలుసుకున్న ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు ముందుగా గుండ్లకమ్మ రైతు వారిదికి పడిన గండి స్వయంగా పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులంతా గుండ్లకమ్మ వాగు పై రైతులే స్వయంగా నిర్మించుకున్న వారధి కొట్టుకు పోయిందని ఈ పరిస్థితుల్లో రైతుల కోసం ఈ ప్రభుత్వం పెద్ద మనసుతో నిధులు కేటాయించి వంతెన నిర్మాణం పటిష్టంగా చేపడితే రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుందని అదే కాకుండా ఇటీవల ఎర్రగొండపాలెం నుండి త్రిపురాంతకం రైతు వారిది మీదుగా ఒంగోలు వెళ్లేందుకు ఎంతో సౌకర్యంగా ఉందని ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వంతెన నిర్మాణం చేపట్టాలని సాగర్ ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు చలమయ్య మండల పార్టీ అధ్యక్షుడు వలరాజు యాదవ్ మరియు కురిచేడు త్రిపురాంతకం మండ లాలకు చెందిన నాయకులు కార్యకర్తలు రైతులు నిరీక్షణ ఎరిక్షన్ బాబుకు విన్నవించుకున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం ఆయన అనంతరం అన్న సముద్రం తమ గ్రామ చెరువు కట్ట కు గండి పడిందని స్వయంగా వచ్చి సందర్శిం చాలని వారు కోరిన వెంటనే కొత్త అన్నసముద్రం వెళ్లారు. ఇదిలా ఉండగా మేడపి అన్నగారి చెరువు, గణపవరం చెరువు, కంకణాలపల్లి, మేడపి, కొత్తచెరువు గ్రామ విలువలు వాగులన్ని నిండి జలకళ సంతరించుకున్నాయి. గణపవరం గ్రామం లో వీధులన్నీ జలమయమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి పిల్లల్లో ఉన్నవారు కూడా బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. గ్రామ వెలుపగల కాంతి లేకుండా కట్టతెగిపోయి నీరంతా పొలాల మీద ప్రవహించాయి.

కండలేరు తీగలేరు కందుర్ల వాగు గుండ్లకమ్మనది పరివాహ ప్రాంతా లన్నీ జలమయమై రైతులకు తీవ్ర నష్టం కలిగిం చింది గతంలో ఎన్నడు లేనివిధంగా తుఫాను వర్షం సుమారు 16 గంటల పాటు ఏకధాటిగా భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని మిరప వరి మొక్కజొన్న బొప్పాయి పంటలన్నీ ఈ నీటి దెబ్బకు రైతు కోలుకోలేని పరిస్థితి నెలకొన్నది ఇలాంటి ప్రకృతి విపత్తును ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన మండలంలోని అన్ని గ్రామాల పరిస్థితిని సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకొని మండలానికి జరిగిన నష్టాన్ని రైతులకు సహాయం అందజేసే విధంగా నియోజక వర్గం ఇన్చార్జి మండల నాయకులు కృషి చేయాలని మండలం ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలకు అండగా ఏఎంసి చైర్మన్

### – 100 మందికి పునరావాసం ఏర్పాట్లు –



పామూరు, మేజర్‌న్యూస్: తుఫానుతో ఇళ్లను కోల్పోయి విలవిలలాడుతున్న ప్రజలకు అండగా నిలిచి కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మానవత్వం చాటారు. మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గాలివానలతో తీవ్ర నష్టం చెందిన పేద, వెనుకబడిన వర్గాల కుటుంబాల కోసం స్వయంగా ముందుకు వచ్చి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.యారవ రమా శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనంలో సుమారు 100 మందికి తాత్కాలిక నివాస సదుపాయం కల్పించారు. ఆహారం, త్రాగునీరు, వైద్య సహాయం వంటి సదుపాయాలను కల్పించారు.ఈ సందర్భంగా సీఐ ఎం.భీమానాయక్, ఎస్సై కిశోర్‌బాబు పునరావాస కేంద్రాలను సందర్శించి పరిస్థితు లను పరిశీలించారు. టిడిపి శ్రేణులు, పంచా యతీ అధికారులు పాల్గొని శ్రీనివాస్ సమన్వయంతో చర్యలు తీసుకున్నారు. ప్రజల ఆవేదన తెలుసుకొని వెంటనే స్పందించిన యారవ శ్రీనివాస్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. పజా సేవే నా ప్రధమ కర్తవ్యమని అతను చెప్పిన మాటలు పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు ఓదార్పుగా మారాయి.

## పడిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించిన ఈఈ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో మండలంలో గత నాలుగు రోజుల నుండి భారీ వర్షాలు కురిశాయి. దీంతో పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. గుండ్లకమ్మ పరివాహ ప్రాంతంలో గల విద్యుత్ ట్రాన్స్ఫరాలు నీటమునిగియి. తూర్పు కంభం పాడులో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దరిశి విద్యుత్ శాఖ ఇఇ పి.శ్రీనివాసరావు పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన స్థంభాలను తెప్పించారు. గురువారం నాటికి విద్యుత్ సరఫరాను అందిస్తామని ఆయన తెలిపారు.










# మొంథా తుపానుతో నిండిన జలాశయాలు







కనిగిరి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గం వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు కారణంగా వాగులు, చెరువులు, రిజర్వాయర్లు పూర్తి స్థాయిలో నిండి పొంగి పొర్లుతున్నాయి. పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో సజ్జ, మినుము, బొబ్బర, పత్తి, పొగాకు భారీ నష్టం వాటిల్లింది. కనిగిరి మండలం ఎన్.గొల్లపల్లి రిజర్వాయర్ ,పునుగోడు చెరువులు నిండి అలుగులు పారుతున్నాయి. ఎన్.గొల్లపల్లి రిజర్వాయర్ అలుగు నీరు ఆర్ అండ్ బి రహదారిపై ఉధృతంగా ప్రవహించడంతో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వెలిగండ్ల, సిఎస్‌పురం మండలాలకు రాకపోకలు నిలిచి పోయాయి. అలాగే కనిగిరి నుండి గుడిపాడు వెళ్లే రహదారిలో గుడిపాడు -ఎనిమిరెడ్డిపల్లి గ్రామాల గల మధ్యలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో గుడిపాడు, కొత్తపాలెం, బయ్యన్నపాలెం, గోవిందవారిపాలెం, కొండెపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం కామేపల్లికి రాకపోకలు నిలిచి పోయాయి. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎస్సై టి.శ్రీరామ్ పర్యవేక్షణలో నీరు పారుదల ఉధృతి తగ్గే వరకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కనిగిరి పట్టణంలోని నాగుల చెరువు, పెద్ద చెరువు, చిన ఇర్లపాడు, నిమ్మమహేశ్వర పురం చెరువుల్లోకి సమృద్ధిగా నీరు చేరింది. కనిగిరి నియోజకవర్గంలో సజ్జ 1040 హెక్టార్లు, పత్తి 202, బొబ్బర 870, మినుము 788, పొగాకు 173, కొర్ర 7, వేరుశనగ 2, మొక్కజొన్న 1 హెక్టర్‌లో నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు ఇంచార్జి ఏడీఏ షేక్ జైనులాబ్ధిన్ తెలిపారు .కనిగిరి పట్టణంలో మంగళవారం రాత్రి కొండ క్రింద శివాలయం వద్ద గల గోడపై పిడుగు పడడంతో గోడ తోపాటు రేకుల షెడ్డు నేల మట్టం అయ్యింది. బొమ్మిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో రాణమ్మ గృహం కూలి పోయింది.



## నందనవనంలో మెడికల్ క్యాంప్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలోని తుఫాను బాధితుల శిబిరంలో మెడికల్ క్యాంపు నిర్వహించిన ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వర్షాలు కురవడం వల్ల ఎక్కువ సీజనల్ వ్యాధులు వస్తుంటాయని ప్రతి ఒక్కరూ కాశి చల్లార్చిన నీరు తాగాలని వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు అలాగే ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీళ్లను తొలగించాలని దోమల బారినుండి వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం గ్రామ పార్టీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో సచివాలయాల్లో పాఠశాలల్లో వరదల్లో ఇబ్బంది పడుతున్న వారికి ఆసరా కల్పించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ముందుండి చర్యల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు.

## ముంపుకు గురైన పాఠశాలల్లో పునరావాస కేంద్రం ఏర్పాటు తగున



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావానికి ఇబ్బందులు పడుతున్న కుటుంబాల వారిని అడవులదీవిలో నీట మునిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేయడం అధికారులకు ఎంతవరకు సాధ్యమని తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల వైఎస్‌ఆర్సిపి పరిశీలకులు యార్లగడ్డ మదన్ ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ అడవుల దీవిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షపు నీటితో నిండి ఉన్నదని అలాంటి పాఠశాలని పునరవాస కేంద్రంగా ఏర్పాటు చేసి ఎస్టీ కుటుంబాల వారిని అసౌకర్యాలు ఉన్న ప్రదేశంలో పంపించడం సోసనీయమని మదన్ ఎద్దేవ చేశారు.

## తాడేమ్మ చెరువును ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పరిశీలన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాటిచెర్ల గ్రామ సమీపంలో ఉన్న తాడేమ్మ చెరువును బుధవారం స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరిశీలించడం జరిగింది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు చెరువు నుండి అలుగు పారి కొన్ని ప్రాంతాలలో కాలనీల వైపు నీరు రావడంతో అక్కడి పరిస్థితులను పరిశీలించడానికి స్వయంగా వెళ్లి, అధికారులతో సమీక్షించి, నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడానికి, పరిష్కరించడానికి తామున్నామని భరోసానిచ్చారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో రోడ్లు, భవనాలు, అలాగే నివాసాలు ఉంటున్న ఇల్లు, పంటలు అన్ని రకాల నష్టాలను ఆయా శాఖల ద్వారా వివరాలు సేకరించి,తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే కొనే దిశగా పయనిద్దమని సూచించారు. ఇంకా తుఫాను ప్రభావం వల్ల ఏదైనా పరిస్థితి నెలకొంటే కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల సైక్లోన్ ప్రత్యేక అధికారి ఆంజనేయులు, ఎంపీడీవో ఎస్.సత్యం, ఎస్సై జే.నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, ఏఈలు శ్రీనివాసులు, ఈరయ్య, స్థానిక పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, సొసైటీ చైర్మన్ సంజీవరెడ్డి, మండల తెదేపా నాయకులు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాసరిపల్లి ఎర్రవాగు దగ్గర పోలీస్ పహారా



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దాసరిపల్లి రషీదు పురం రోడ్డులో పొంగిపొర్లుతున్న యర్ర వాగు వద్ద ఎవరిని దాటకుండా హనుమంతుడిపాడు ఎస్ఐ కె.మాధవరావు, పోలీసు సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలో మొథా తుఫాన్ వలన కురిసిన వర్షానికి మండలంలోని వాగులు వంకలు పొంగి పారాయి ఆ బ్రిడ్జిల వద్ద ప్రయాణికులు ఎవరిని వెళ్లకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలో వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాల్లో అందరూ బయటికి వెళ్లకుండా ఇండ్లలో సురక్షితంగా ఉండాలని అన్నారు అవసరమైతే మాత్రమే బయటికి వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మొంథాతో నీట మునిగిన పంటలు



దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ మండలంలో ముంతా తుపాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మిరప పంట నీట మునిగింది. ప్రతి పంట రంగు మారి పనికి రాకుండా పోయినదని రైతులు ఆందోళన చెందుతున్నారు. దొనకొండ ఇండ్లచెరువు రైల్వే బ్రిడ్జిలో ఐదు అడుగుల లోతు నీరు నిలిచి రాకపోకలు నిలిచి పోయాయి. దొనకొండ నుంచి ఇండ్లచెరువు వేళ్ళు తారు రోడ్డు గుంతలమైమావాడంతో నీళ్లు నిలిచి వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు.

## యుటిఎఫ్ రగ్గుల పంపిణీ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: పేద కుటుంబాలకు చేయూత అభినందనీయమని ఎంఇఓ ప్రసాదరావు అన్నారు. తుఫాన్ సహాయక చర్యల్లో భాగంగా బుధవారం మండలంలోని కె.అగ్రహారం గ్రామంలోని ఎస్టీకాలనీ చెందిన కుటుంబాలకు ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్)ఆధ్వర్యంలో సుమారు 6వేల రూపాయలు విలువగల 30రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో ప్రజలకు అండగా నిలబడి తనవంతు పాత్రను యుటిఎఫ్ పోషిస్తున్నట్లు పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జె.ప్రసాదరావు, వి.సాంబశివరావు, యన్.వెంకటరామయ్య,పాదుషా, యన్.తిరపతయ్య, జి.వేమనారాయణ, లక్ష్మీనారాయణ, కొండయ్య, విఆర్వో విష్ణు నారాయణ, పి.మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిండు కుండలా మోపాడు రిజర్వాయర్




పామూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ దెబ్బకు మండల వ్యాప్తంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మోపాడు రిజర్వాయర్ నీటిమట్టం వేగంగా పెరిగింది. బుధవారం సాయంత్రానికి రిజర్వాయర్ నీటి మట్టం 15 అడుగులకు చేరిందని నీటిపారుదల అధికారులు తెలిపారు. నాసాగు, మన్నేరు, పొలాలకు చేరే వాగులు, వరద కాలువలు నిండి పోయి జలప్రవాహం రిజర్వాయర్ వైపుకు కొనసాగుతోంది. వర్షాల ప్రభావంతో పరిసరాల చెరువులు, గుంటలు నిండిపోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలకు తోడు పరిసర ప్రాంతాల్లోని పొలాలకూ తగినంత నీరు అందడంతో పంటల పెరుగుదలకూ ఇది అనుకూలంగా మారుతుందని అధికారులు వెల్లడించారు.

## జల ఉధృతిని ముత్తుముల పరిశీలన

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పాపాయపల్లి వద్ద గల పీతిలేరు వాగు ఉధృతిని పరిశీలించారు బేస్తవారిపేట నుండి ఒంగోలు పోయే రహదారిలో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. తదుపరి సోమవారిపేట సమీపంలోని చీతిరాల కతువను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ పానకాలరావు మండల తహసిల్దార్ జితేంద్రకుమార్ ఎంపీడీవో ఏవి రంగనాయకులు కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కూటమి ప్రభుత్వ లక్ష్యం

### – సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి –

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించి సమస్యల పరి ష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ ఎస్టీకాలనీ ప్రజలను తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు సమస్యల గురించి సొసైటీచైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొంథా తుఫాన్ ప్రభావం గురించి ముందుగా తీసుకున్న చర్యలు జాగ్రత్తలతో ఎటువంటి ప్రమాదాలు నష్టాలు జరగకుండా ఉన్నాయని అదేవిధంగా ప్రజల సమస్యల పరిష్కారం లక్ష్యంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పనిచేస్తూ పేదప్రజల అభ్యున్నతికి కృషిచేస్తున్నారని ప్రజలకు తెలుగుదేశం అండగా ఉంటుందని ఎస్టీకాలనీలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పించడానికి ఎమ్మెల్యే ఉగ్రన్న దృష్ఠికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానని వెంకటరెడ్డి అన్నారు.

## స్వర్ణ రోడ్డులో పోలీసులు సహాయక చర్యలు



కారంచేడు మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కారంచేడు ఎస్సై ఖాదర్ భాషతో పాటు సిబ్బంది మొంథా తుఫాన్ గాలుల తీవ్రత కారణంగా చీరాల–స్వర్ణ రోడ్ మధ్యలో రోడ్డుపై పడిపోయిన చెట్లను వెంటనే గుర్తించి, వేగంగా స్పందించి వాటిని తొలగించారు. కారంచేడు ఎస్ఐగా తమ సిబ్బందితో కలిసి క్షణాల్లో చెట్లను తొలగించి, రహదారిపై వాహనాల రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు. పోలీస్ శాఖ వేగవంతంగా స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు తీసుకుంటున్న చర్యల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వర్ నేతృత్వంలో పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని ప్రజల ప్రశంసలు కురిపిస్తున్నారు.

## నీట మునిగిన పంటల పరిశీలించిన ఏవో ప్రకాష్‌రావు




కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గొట్లగట్టు, చినమన గుండం గ్రామాలో మొంత తుఫాను వల్ల నీట మునిగిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి కె ప్రకాష్ రావు బుధవారం పరిశీలించారు. పొలంలో ఉన్న వర్షపు నీరు ముందుగా బయటికి పంపించి నేల ఆరిన తర్వాత బ్లైట్ అనే మందు మూడు గ్రాములు లీటరు నీటికి కలిపి పిసికారి చేయాలన్నారు. దీంతో వేరు కుళ్ళు నుంచి రక్షించవచ్చు. అదేవిధంగా ఎకరాకు 10 కిలోల చొప్పున యూరియా, పొటాషియం 10 కిలోలు చొప్పున పొలాల్లో వేసుకోవాలని తెలియజేశారు. వంట నష్టాలు అంచనా వేసి ప్రభుత్వానికి రెండు రోజుల్లో అందజేస్తామని తెలియజేశారు.





# శభాష్ పోలీస్

వాగులో కొట్టుకుపోతున్న 16 మందిని కాపాడిన పోలీసులు

పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

పోలీస్ శాఖ పై ప్రశంసలు కురిపిస్తున్న జిల్లా ప్రజలు

సూర్య ప్రతినిధి బాపట్ల : బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు ప్రాంతాలలో బుధవారం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పర్యటించారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలతో పాటు చీరాల మండలం వాడరేవు తీరా ప్రాంతాల్లో భద్రత చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ తుఫాన్ సహాయక చర్యలలో భాగంగా 16 మంది ప్రాణాలను కాపాడిన పర్చూరు పోలీసులను అభినందించారు. పర్చూరు వాగు కట్ట తెగిపోయి 15మంది వరదలో ఇరుక్కుపోగా పోలీసులు కాపాడారు. పర్చూరు వాగులో పడి తప్పిపోయిన మున్నా అనే వ్యక్తిని డ్రోన్ ద్వారా గుర్తించి పోలీసులు రక్షించారు. మానవత్వానికి సాంకేతికతను జోడించి పనిచేసిన పర్చూరు ఎస్సై సిబ్బందికీ జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అభినందనలు తెలియజేసారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది తుఫాను సహాయ చర్యలు నిర్వహిస్తున్నారు. అనేక మందిని తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కాపాడుతున్నారు. ఈ క్రమంలో భాగంగా 29వ తేదీ పర్చూరు గ్రామంలో రెండు ఘటనల్లో 16




మంది ప్రాణాలను కాపాడి ప్రజల చేత పోలీసులు శభాష్ పోలీస్ అనిపించుకుంటున్నారు.

# ఘనంగా కరణం వెంకటేష్ పుట్టినరోజు వేడుక

చీరాల మేజర్ న్యూస్ : మా అన్నయ్య చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు జన్మదిన వేడుకలు తెల్ల రాంబాబు ఆధ్వర్యంలో చీరాలలోనే మహిళా మండలి మహిళమ్మ తల్లులతో కలసి కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం తెల్ల రాంబాబు మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది పేద ప్రజలకు ఎన్నో ఉద్యోగాలు ఇప్పించి ఎంతో మందిని రాజకీయంగా అవకాశాలు కలిపించిన మా పెద్దాయన కరణం బలరాంకృష్ణమూర్తి వారసుడిగా చీరాల ప్రజలకు అండగా ఉంటూ రాబోయ్యే రోజుల్లో చీరాల నియోజకవర్గం ప్రజలందరి దీవెనలతో ఎంఎల్ఏ గా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఆ దేవుణ్ణి ప్రాదించడం జరిగింది అంతే కాకుండా చీరాల ప్రజలకు కరణం వారి కుటుంబం ఎప్పుడు అండగా వుంటుంది చీరాలలో వున్న ప్రజలందరు మంచీ మనస్సుతో ఆశీర్వదించి కరణం వెంకటేష్ బాబుకి మీ అందరి చల్లని దీవెనలు వుండాలని కోరారు. ఆ భగవంతుడు మా పెద్దాయన



కరణం బలరాం కృష్ణ మూర్తికి మా అన్నయ్య కరణం వెంకటేష్ బాబుకి ఆ దేవుడు దీవెనలు వుండాలని కోరుకుంటున్నామన్నారు.



## అదానీ సంస్థలకు ఎల్ఐసీ నిధుల మళ్లింపు మోడీ సర్కార్ కుట్ర

### దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆదాని సంస్థల్లో ఎల్ఐసి పెట్టుబడులు పెట్టిన 34 వేల కోట్ల రూపాయల్ని వెనక్కు తెప్పించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాగేంద్రరావు మాట్లాడుతూ, అప్పుల్లో ఉన్న ఆప్త మిత్రుడు అదానీ కంపెనీలను ఆర్థికంగా కాపాడేందుకు సామాన్యుల సొమ్మును రిస్క్‌లో పెట్టడానికి మోదీ ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న అదానీ కంపెనీలకు రుణాలు ఇచ్చేందుకు విదేశీ బ్యాంకులు ముందుకు రాకపోవడంతో, కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీని బలి చేస్తుందన్నారు. అదానీ గ్రూప్‌లో పెట్టుబడులకు ముప్పుందని తెలిసినప్పటికీ, 34,251 కోట్ల రూపాయల్ని ఎల్ఐసి పెట్టుబడి పెట్టిందన్నారు. విదేశీ బ్యాంకులు అదానీకి రుణాలు ఇవ్వకపోవడంతో, కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ ద్వారా ఒత్తిడి తెచ్చి ఎల్ఐసి తో పెట్టుబడి పెట్టించిందని అమెరికన్ పత్రిక 'ది వాషింగ్టన్ పోస్ట్' తెలిపిందన్నారు. మోడీ ప్రభుత్వం వెంటనే ఎల్ఐసి పెట్టుబడును ఉపసంహరించాలని, 34 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను వెనక్కి తెప్పించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

## శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావిత ప్రాంతాలలోని పేదలకు శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. .చీమకుర్తి మండలం రామతీర్థంలోని రామతీర్థం క్యాంప్ కాలనీలో శివం పౌండేషన్ వారి ఆధ్వర్యంలో వందమంది పేద కుటుంబాలకు చీమకుర్తి తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వరద నీరు చేరిన పేదల గుడిసెలను పరిశీలించి, వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం గురించి వరద బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎల్.పురం గ్రామ తెలుగు టిడిపి అధ్యక్షులు పమిడి శ్రీనివాసరావు, వై శేఖర్, ఎన్ రామారావు, ఎం శ్రీనివాసరావు,నాగరాజు, హరి, తిరుమల, సలీం సుధీర్, కాసియా, కాలనీకి చెందిన మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.

